రేపు జనవాణిని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: ఈనెల 23న స్థానిక ఎంపిడీఓ కార్యాలయం వద్ద జరిగే జనవాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపిడీఓ జి.మణి కుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 15 పంచాయతీల పరిధిలో ఉన్న 15 గ్రామ పంచాయతీల ప్రజల సమస్యలపై పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రజలనుంచి జనవాణి కార్యక్రమంలో వినతులు స్వీకరిస్తారని ఆమె తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మణికుమారి కోరారు.

విశాలాంధ్ర
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

యోగాతో ప్రతి మనిషికి ఆరోగ్యవంతమైన జీవితం

విశాలాంధ్ర - గణపవరం: యోగాతో ప్రతి మనిషి జీవితకాలం పెరుగుతుందని అధ్యాత్మికవేత్త, రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్ వర్తక సంఘం అధ్యక్షులు రుద్రరాజు వేంకట సూర్యనారాయణ రాజు (ఆర్ వి ఎస్ రాజు) అన్నారు. ఆదివారం గణపవరం వర్తక సంఘ భవనంలో యోగ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకంతో ప్రపంచం అంతటికీ అద్భుతమైనటువంటి యోగ డే గా 2015 జూన్ 21 నేటిని కాలములో ప్రపంచ మెడిటేషన్ డే పేరుతో 21 డిసెంబర్ 2024 నుంచి ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ఉపాధ్యక్షులు వంకాయల రామారావు, సెక్రెటరీ నడిపల్లి రాంపండు, సభ్యులు, సుషుమ్న ధ్యాన క్రియ విజయలక్ష్మి, మాదేటి సురేష్ కుమార్, పిరమిడ్ కృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో శివాజీ, నిమ్మల సత్యనారాయణ రామచంద్ర మిషన్ ప్రకాశ్ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ మధుకు పితృవియోగం

విశాలాంధ్ర-ఏలూరు: విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ వి.మధు సూర్యప్రకాష్ తండ్రి, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి వద్దాది కోటేశ్వరరావు (81) అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ శనివారం రాత్రి విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రిలో మృతి చెందారు. కోటేశ్వరరావు పార్ధీవ దేహాన్ని ఏలూరులోని శనివారంపేటలోని ఆయన నివాసంలో ఉంచారు. కోటేశ్వరరావు పార్ధీవ దేహంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, విశాలాంధ్ర ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో బెజవాడ బ్రహ్మయ్య, రిపోర్టర్ మట్టా మాణిక్యాలరావు, ఏఐటీయూసీ నుండి పోలా భాస్కర్,పూలమాలవేసి నివాళులర్పించారు. మధు సూర్య ప్రకాష్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు జీవీఎస్ఎన్. రాజు, రిపోర్టర్లు సంజయ్, ఉమా,రాజు, వీర్రాజు, ఫోటోగ్రాఫర్ ప్రసాద్, సాగర్, చింతయ్య, గౌతమ్, పలువురు సంతాపం తెలిపారు.

నేడు ఉండిలో సీపీఐ జిల్లా సమితి సమావేశం

హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, కార్యదర్శి వర్గ సభ్యురాలు పెన్మెత్స దుర్గాభవాని

విశాలాంధ్ర -భీమవరం: సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి సర్వసభ్య సమావేశం నేడు సోమవారం ఉదయం 10 గంటలకు ఉండి కళింగ సంఘం కమ్యూనిటీ హాలులో నిర్వహించ నున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తెలిపారు. ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, వక్తగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పెన్మెత్స దుర్గాభవానీ హాజరవుతున్నారన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా జరుగుతున్న ఈ సమావేశంలో పార్టీ వందేళ్ళ ఉద్యమ పోరాట చరిత్ర, చేసిన పోరాటాలు, త్యాగాలు, సాధించిన విజయాలు తదితర అంశాలపై చర్చించి నేటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. మోడీ పాలనలో మతం, కులం పేరుతో ప్రజల మధ్య పెంచుతున్న విద్వేషాలు లౌకిక ప్రజాస్వామ్యానికి కలిగిస్తున్న ముప్పు మత సామరస్యం సాధనకు, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు తదితర అంశాలపై పార్టీ శ్రేణులకు అవగాహన కలిగించడంతో పాటు ఉద్యమ పోరాట ఆవశ్యకత వివరించడం జరుగుతుందని భీమారావు తెలిపారు. సకాలంలో సమావేశానికి పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట టీవీ9 రిపోర్టర్ కొల్లి రవి కిరణ్ తండ్రి కొల్లి లాజర్ ఇటీవల మృతి చెందారు. ఆదివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అశ్వరావుపేట నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో జీలుగుమిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పసుపులేటి రాము ఉన్నారు.

బొలెరో వ్యాన్ బోల్తా : ఇరువురి మృతి

విశాలాంధ్ర - కలిదిండి: బొలెరో వ్యాన్ బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు ఎస్సై వి. వెంకటేశ్వరావు తెలిపారు. ఆదివారం మండలంలోని గుర్వాయి పాలెం పరిధిలో మద్దవానిగూడెం ఉప్పుటేరు వంతెన వద్ద పోతుమర్రు పంచాయతీ పరిధిలో గల సున్నంపూడి గ్రామానికి చెందిన తిరుమల శెట్టి ఆంజనేయులు (53) భీమవరం మండలం కొత్త పుసమర్రు గ్రామానికి చెందిన కొల్లు వెంకటేశ్వరరావు (52) సున్నంపూడి గ్రామంలో బంధువుల ఇంటి వద్ద ఉంటూ చేపల పట్టుబడికి వెళుతున్నాడు. కోరుకొల్లు గ్రామంలో చేపల పట్టుబడికి వెళ్లి ఏపీ 31 డిజి 4288 నెంబర్ గల బొలెరో వ్యాన్లో తిరిగి వస్తుండగా ఉప్పుటేరు వంతెన వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో మూడు పల్టీలు కొట్టి రోడ్డు మార్జిన్లో పడిపోయింది. వ్యాన్‌లో ఉన్న అంజ నేయులు, వెంకటేశ్వరరావు లకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. మరొక వ్యక్తి తిరుమలశెట్టి వెంకటకృష్ణ, వ్యాన్ డ్రైవర్ రాధాకృష్ణ కు తీవ్ర గాయాలు కావడంతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొల్లు హిమశంకర్ ఇచ్చిన ఫిర్యాదు పై ఎస్సై వెంకటేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు హైస్కూల్లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర-వీరవాసరం: స్థానిక ఎంఆర్కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఇవివి ఎన్ఎస్ఎస్ఎస్పి ఎల్ నారాయణ ఒక ప్రకటన తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ లో పాఠశాలల నుండి మండల స్థాయికి ఎంపిక అయ్యి, మండల స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శిస్తారన్నారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కి ఎంపికైన ఎగ్జిబిట్స్ ముందు రోజే రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని, ఈ సైన్స్ ఫెయిర్ లో అందరూ ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శించిన వివిధ ఎగ్జిబిట్లను సందర్శించి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఐఎఎల్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: న్యాయవాదు లకు, కక్షిదారులకు, కోర్టు సిబ్బందికి ఐఎఎల్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్) రూపొందించిన కోర్టు డైరీలు, కేలండర్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని సబ్ జడ్జి పొడుగు శ్రీరామ్ (తెలంగాణ) అన్నారు. స్వగ్రామం భీమవరం విచ్చేసిన ఆయన ఐఎఎల్ డైరీలను, కేలండర్లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీలో ఎంతో విలువయిన సమాచారం ఉందని అన్నారు. జూనియర్ న్యాయవాదులకు మరింత ఉపయుక్తంగా ఉంటుందని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు, పట్టణ కార్యదర్శి వై.వి.ఆనంద్, సీనియర్ న్యాయవాదులు పొడుగు శ్రీనివాసరావు, బాణాల శివయ్య, బాణాల లక్ష్మి, పీరవల్లి బాబ్జీ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన కల్వర్టులు

- దారి లేక నరకయాతన అనుభవిస్తున్న అగ్రహారం వాసులు
- మంజూరైన నిధులు వెనక్కి

విశాలాంధ్ర-ఉండి : మండల కేంద్రమైన ఉండి ఇరిగేషన్ కార్యాలయానికి సమీపంలో రెండు కల్వర్టులు కుంగి పాడైపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఉండి మెయిన్ పంట కాలువకు అనుసంధానంగా ఉన్న పాములపర్రు, అర్తమూరుకు ప్రవహించే పిల్ల కాలువలకు పూర్వం రెండు కల్వర్టులను ఏర్పాటు చేశారు. రెండు కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. నీరు ప్రవహించడానికి కూడా ఇబ్బందిగా ఉండి కుంగి దర్శనమిస్తున్నాయి. ఈ రెండు కల్వర్టుల మీదుగా పడవల రేవు ,ఎన్ ఆర్ పి అగ్రహారం వాసులకు రాకపోకలు సాగించేందుకు ఉండి మెయిన్ పెద్ద వంతెన సెంటర్‌కు రహదారి సైతం ఉంది. ఒకవైపు ఉండి మెయిన్ పంట కాలువ మరొకవైపు పాములపర్రు, అర్తమూరు, పిల్ల పంట కాల్వల మధ్యలో రహదారి ఉంది. ఈ రహదారి మధ్యలో కొబ్బరి దుంగలు ఏర్పాటు చేశారు. ఈ రహదారి మీదుగా నిత్యం వందలాది మోటార్ సైకిళ్ళు బాటసారులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఏమాత్రం అదుపుతప్పిన ఇటు ఉండి మెయిన్ పంట కాలువలోకి గాని, అటు పిల్ల కాలువలలో గాని పడిపోయి ప్రాణాలు సైతం గాలిలో కలిసిపోయే విధంగా ఉన్నాయని మోటార్ సైకిల్, సైకిల్‌వాహనదారులు, బాటసారులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో రాకపోకలు సాగించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లవలసిన దుస్థితి ఉందని పడవల రేవు, అగ్ర హారం వాసులు వాపోతున్నారు. మరోపక్క గత ప్రభుత్వంలో కల్వర్టుల నిర్మాణానికి రూ. 30 లక్షల నిధులు మంజూరై గుత్తేదారు రాని కారణంగా నిధులు వెనక్కి వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. మరోపక్క స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ పంట, మురుగు కాలవలపై ఆక్రమణలను తొలగించి పంట, మురుగు పారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా గట్లు పై రహదారులను ఏర్పాటు చేసి రాకపోకలకు సులభతరం చేయటమే కాకుండా రైతులు, ప్రజలకు, సాగు, తాగునీరు అందించే అపర భగీరథుడు, మరో సర్దార్ కాటన్‌లా ప్రజలు, రైతుల, ఆదర అభిమానాలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం, రెండు కళ్ళుగా పాలన సాగిస్తూ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని మేటిగా చూపేందుకు విశేషమైన కృషి చేస్తున్నారు. ఇదంతా ఒకవైపు అయితే మరోవైపు ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమో లేక రైతుల పట్ల చిన్నచూపో తెలియదు గానీ పాములపర్రు, అర్తమూరు, కాల్వల కల్వర్టులు కుంగి శిథిలావస్థకు చేరి సంవత్సరాలు గడుస్తున్న అటువైపు కన్నెత్తి చూడకపోవటం పలు విమర్శలకు తావిస్తుంది. శిథిలమైన కల్వర్టులు ఇరిగేషన్ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యానికి సాక్షి భూతంగా దర్శనమిస్తున్నాయి. శిథిలమైన కల్వర్టుల స్థానే నూతన కల్వర్టులు ఏర్పాటు చేయాలని అటు రైతులు, ఇటు ప్రజలు, ఎన్నిసార్లు ఇరిగేషన్ అధికారులకు మొరపెట్టుకున్నా వారి కంటికి కనబడటం లేదు చెవులకు వినబడటం లేదు అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని రైతులు, ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు, పాలకులు స్పందించి రైతుల మొర, ప్రజల, వాహనదారుల నానా అవస్థలను దృష్టిలో పెట్టుకొని నూతన కల్వర్టులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చిన్నారులు పోలియోబారిన పడకుండా వ్యాక్సిన్ వేయించండి : కలెక్టర్

విశాలాంధ్ర -ఏలూరు: తమ చిన్నారులు పోలియో వ్యాధి బారిన పడకుండా వాక్సిన్ వేయించాల్సిన బాధ్యత ప్రతీ తల్లితండ్రులపై ఉందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక జేవియర్ నగర్‌లోని ఫిరంగులదిబ్బలో ఆదివారం ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పోలియో వాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎక్కడా పోలియో కేసులు నమోదు కానప్పటికీ పక్క రాష్ట్రాలలో పోలియో కేసులు నమోదుకావడంతో మన రాష్ట్రంలో కూడా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఏలూరు జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 5 సంవత్సరాల లోపు వయసు కలిగిన ప్రతి చిన్నారికి పోలియో వాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5 సంవత్సరాలలోపు 2 లక్షల 4 మంది చిన్నారులు ఉన్నారని, వీరిలో గ్రామీణ ప్రాంతంలో లక్షా 49 వేల 470 మంది, పట్టణ ప్రాంతాలలో 29 వేల 827 మంది, గిరిజన ప్రాంతాలలో 20 వేల 707 మంది చిన్నారులు ఉన్నారన్నారు. వీరందరికీ వాక్సిన్ అందించేందుకు 1707 వ్యాక్సినేషన్ కేంద్రాలు , 72 మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ అమృతం, డెమో శ్రీనివాసరావు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రగతి, వైద్య శాఖ సిబ్బంది మేకా శ్రీనివాసరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

ఉపాధి పథకం పేరు మార్పు పై నేడు ధర్నా విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - ఉండి : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసితభారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ఘర్ అండ్ ఆ జీవికా మిషన్ (వి .బి. జి. రామ్ జి)పేరు పెట్టటాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 22వ తేదీన స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను ఉపాధి కూలీలు, రైతు కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు పిలుపునిచ్చారు. నిమ్మల పేటలో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి కళింగ సంఘం కమ్యూనిటీ హాలులో జరిగే జిల్లా శాఖా కార్యదర్శుల సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఉండి ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. శాఖా కార్యదర్శుల సమావేశానికి సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. దుర్గాభవాని, సిపిఐ జిల్లా కార్యదర్శి భీమారావు, ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు. శాఖా కార్యదర్శులు అంతా సమయానికి తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

సీపీఐ శత వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలి

ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్

విశాలాంధ్ర -ఏలూరు: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు 16వ డివిజన్ శాఖ సమావేశం కొల్లూరి సుధారాణి అధ్యక్షతన అరుంధతి పేటలో ఆదివారం

నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాల కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలను నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు దక్కించిందని తెలిపారు. వందేళ్ల కాలంలో చేసిన పోరాటాలను ఉద్యమాలను మననం చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వాడవాడలా పార్టీ పతాకాలను ఆవిష్కరించి, పార్టీ స్థూపాలను అలంకరించి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 16వ డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీ సాయంత్రం 16వ డివిజన్ పార్టీ స్థూపం నుండి 16వ డివిజన్ ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించి పాల తూము సెంటర్ వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొండేటి రాంబాబు, జిజ్జువరపు అన్వేషరావు, ఉప్పులూరి లక్ష్మి, భవాని ,కొండేటి మేరి రాజామణి,జ్యోతి, జోజి మేరి, ఉప్పులూరి సుజాత తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, 22, 23 తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పెదఅమిరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరంలో ఆదివారం కలెక్టర్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 0-5 సంవత్సరాల వయసు గల 1,87,204 పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 1,315 పోలియో బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు 5,520 మంది ఉద్యోగులకు విధులు కేటాయించామన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ల వద్ద కూడా పల్స్ పోలియో శిబిరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పల్స్ పోలియో రోజున ఏ కారణం చేతనైనా తల్లిదండ్రులు పిల్లలకు పోలియో చుక్కలు వేయించకపోతే 22, 23 తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వస్తారని ఆరోజు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లాలో 2009 నుండి ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు అన్నారు. కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ జి.గీతా బాయి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధా లక్ష్మి, వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ విజయవాడ డాక్టర్ ఎస్.మల్లేశ్వరి, గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, పీహెచ్ డాక్టర్లు సునీల్, సిహెచ్ రంగమనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు

విశాలాంధ్ర- చింతలపూడి: భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 20 నుంచి 26 వరకు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పాత చింతలపూడి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ డిసెంబర్ 26 1925లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ వంద సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యల పట్ల అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందని దానిలో భాగంగానే భూసంస్కరణల చట్టం, బ్యాంకుల జాతీయకరణ, తెలంగాణ సాయుధ పోరాటం, దున్నేవాడిదే భూమి అనే నినాదంతో అనేక వేల ఎకరాలు పంపిణీ చేయించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం, సమాచార హక్కు చట్టం, గిరిజన హక్కు చట్టం సాధించడంలో సిపిఐ ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జనవరి 18వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముందుగా సిపిఐ జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య ఆవిష్కరించారు. మృతవీరుల స్థూపం వద్ద జెండాను సిపిఐ మండల సహాయ కార్యదర్శి దంతా కృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ముల్లగిరి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తొర్లపాటిరాజు, లాజరు, అలెగ్జాండర్, గట్టు వెంకటేశ్వరరావు, సరిపల్లి లెనిన్, ప్రసాద్ ఏఐవైఎఫ్ నాయకులు నాని బాబు, పిట్ట చందు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో ఖమ్మంకు తరలి రావాలి

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలోని గరుడ పక్షి నగర్ శాఖలో సీపీఐ జెండాను ఆ శాఖ కార్యదర్శి చిలంతరాజుల శ్రీనివాసు ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణరాజు మాట్లాడుతూ జనవరి 18న ఖమ్మంలో జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు ఊరు వాడ కదిలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ వందేళ చరిత్ర అంతా పేదలు అణగారిన వర్గాల పక్షాన పోరాటాలు చేయడమేనని అన్నారు. ఓట్లు సీట్లు కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సీపీఐ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య మండల అధ్యక్షుడు తాళ్లూరి నాగరాజు, చిల్లంత రాజుల లక్ష్మి, సాయి దుర్గ సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

గణపవరం పోస్టు ఆఫీసులో ఆధార్ సర్వీసులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం సబ్ పోస్టు ఆఫీసులో ఆధార్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియో గించుకోవాలని గణపవరం సబ్ పోస్ట్ మాస్టర్(ఎస్ పి ఎం) సిహెచ్ విజయకుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని గణపవరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పోస్టు ఆఫీసులో నిర్వహించే ఆధార్ సర్వీసులను ఆఫీసు పని వేళల్లో వినియోగించుకోవాలని ఆయన కోరారు.

క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో చదువుతున్న విద్యార్థులు చింతలపూడి జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్,గేమ్స్ మీట్ పోటీలలో తమ నైపుణ్యతను చూపారు. రన్నింగ్,లాంగ్ జంప్,కబడ్డీ,ఖోఖో, చెస్, తదితర క్రీడలలో గెలుపొంది తమ ప్రతిభను చాటారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను రాష్ట్ర అస్మా స్పోర్ట్స్ కన్వీనర్ ఐ.యం.జేవిఆర్, చింతలపూడి జోన్ ట్రెజరర్ చక్రధరరావు, జాయింట్ కార్యదర్శి సాగర్ పాఠశాలకు వచ్చి విద్యార్థులను అభినందించి వీరికి మెమొంటోళ్లు,ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిట్టిబొమ్మ.విజయలక్ష్మి, కరస్పాండెంట్ చిట్టి బొమ్మ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వీరంతా మాట్లాడుతూ గెలుపు ఓటములు ముఖ్యం కాదని,క్రీడల్లో పాల్గొనడంవల్ల క్రమశిక్షణ, స్ఫూర్తి,పోటీ తత్వం అలవడుతుందని ఈ పరిణామాలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయని అన్నారు.

స్వచ్ఛందంగా పార్టీ కార్యాలయ నిర్మాణం

విశాలాంధ్ర-లింగపాలెం: తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానం, పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పై ఉన్న గౌరవంతో పుప్పాలవారి గూడెంకు చెందిన చింతలపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మండా నాగేంద్ర ప్రసాద్ తమ గ్రామమైన పుప్పాలవారి గూడెంలో దాదాపు రూ.4 లక్షలతో పార్టీ కార్యాలయాన్ని నిర్మించారు. ఈయన నిర్మించిన కార్యాలయం పై ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ పటిష్టతకు ఈయన తన వంతు కృషి చేస్తున్నారు. పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టి పార్టీ కార్యాలయాన్ని నిర్మించడంపై తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ నాగేంద్ర ప్రసాద్ ను అభినందిస్తున్నారు.

పదవులు పొందినవారు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర -లింగపాలెం: తెలుగుదేశం పార్టీ అధినాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పార్టీ పదవులను సద్వినియోగించుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు. చింతలపూడి నియోజకవర్గంలో మండల, పట్టణాలకు నియమించిన అధ్యక్షులు, కార్యదర్శులు, తదితర పదవులు చేపట్టిన నాయకుల ప్రమాణ స్వీకారం పుప్పాలవారిగూడెంలో జరిగింది. నియోజకవర్గస్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి పదవులు పొందిన వారంతా హాజరై తమ పదవులకు న్యాయం చేస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామ,మండల,పట్టణ స్థాయిలో తమను వివిధ పదవులకు ఎంపిక చేయటానికి కారకులైన ఎమ్మెల్యే రోషన్ కుమార్ కృషిని,సహకారాన్ని వీరు కొనియాడారు. ఈ సందర్భంగా పుప్పాల వారి గూడెంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి ఆయనకు నివాళులు అర్పించారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి నందిగం. శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయిలోని నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో వైసిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన లింగపాలెంతో పాటు అన్ని గ్రామాలలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్లు కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో అన్నపనేని శాంతారావు, ముసునూరు, వెంకటేశ్వరరావు,సొంగ సందీప్,మోరంపూడి జగన్,మట్టా సురేష్, పరి రెడ్డి వాసు,నూతలపాటి శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : శీతాకాలంలో విపరీతమైన చలి ఉండ దంతో చలిని తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న పేద ప్రజల కోసం దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్టు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. ఆదివారం ఆమె నివాసం వద్ద 50 మంది నిరుపేదలైన వృద్ధులకు, వితంతువులకు ఆమె చేతుల మీదగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రతి ఏటా శీతాకాలంలో దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారిణి సయ్యద్ రిహానా మాట్లాడుతూ శీతాకాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె పలు సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మొహిద్దిన్, జిని కి కృష్ణమోహన్ , తదితరులు పాల్గొన్నారు.

మాటకు కట్టుబడే నిజమైన నాయకుడు జగన్ : మాజీ ఎంపీ భరత్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ఇచ్చిన మాటకు కట్టుబడే నిజమైన నాయకుడు జగన్ అని, వైసీపీ ప్రభుత్వ హయాంలో నవరత్నాలు అమలు చేసి జనం గుండెల్లో గూడు కట్టుకున్న జగన్ ను ఆపే శక్తి ఎవరికీ లేదని జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గని భరత్ తెలిపారు. రాజమండ్రి సిటీ లో ఆదివారం వైసీపీ నాయకులు, కార్యకర్తల మధ్య జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి..తమ నాయకుడు జగన్ ఆశయ సాధన కోసం తన వంతు సాయం అందిస్తానని భరత్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి 40 అడుగుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, పార్టీసీనియర్ నాయకురాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తూర్పుగోదావరి జిల్లా

పేదల పెన్నిధి జగన్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదివారం వైసీపి సీనియర్ నేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.అత్యంత ఉత్సాహవంతమైన వాతావరణంలో జరిగిన వేడుకల సందర్భంగా గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చక్కని సంక్షేమ పథకాలిచ్చారని ప్రశంసించారు. గాంధీ తరువాత గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చిన గొప్ప నేత జగన్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పరిధిని 25 లక్షలకు పెంచిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. ఈ కార్యక్రమంలో బృందావనం సురేష్,పార్టీసీనియర్ నాయకురాలు విజయ లక్ష్మి,హసీన, స్వరూప్, బాలాజీ రెడ్డి, జన్మ సుబ్బారావు, ఆరీఫ్, భవానిప్రియ, నక్కానగేష్ తదితరులు ప్రసంగించి, జగన్ సేవలను కొనియాడారు. జగన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర - కొవ్వూరు : పిల్లలు పోలియో బారిన పడకుండా ఆరోగ్యంగా నిండు జీవితాన్ని గడపాలంటే తల్లిదండ్రులు తప్పనిసరిగా ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించా లని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.

ఆదివారం కొవ్వూరు పీహెచ్సీలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ భావనరత్న కుమారి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వైరస్ నుంచి పూర్తి రక్షణ లభిస్తుందన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటికీ బృందాలు వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తాయని, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రజా ప్రదేశాల్లో కూడా పోలియో చుక్కలు వేయించే ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్ టిడిపి పట్టణ అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ కొవ్వూరు మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్‌ఏరు బండి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి : పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి దేవరపల్లి ఎంపీపీ కెవికె దుర్గారావు పేర్కొన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా దేవరపల్లి బస్టాండ్ వద్ద ఆయన చంటి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీర కుమారి డాక్టర్ డి. సంజీవ కుమార్ సిహెచ్ఓ సత్యవతి పి హెచ్ ఎన్ పి విజయలక్ష్మి హెచ్ వి పి విజయ కుమారి ఎంపీటీసీ పి. రామలక్ష్మి, శిరోమణి, డి. గంగాధర్, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు . దేవరపల్లి సొసైటీ చైర్ పర్సన్ ఉప్పులూరు రామారావు దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చంటి పిల్లలకు పోలియోచుక్కలు వేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వైద్యులు పాల్గొన్నారు. దేవరపల్లి మండలంలోని గౌరీపట్నం, యాదవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆయా గ్రామాల్లో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

దేవరపల్లి ఆరోగ్యకేంద్రంలో : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గౌరీపట్నంలో 2063 మంది ఐదు సంవత్సరాలలో పిల్లలకు గాను 1,8 83 మందికి ఈరోజు పోలియో చుక్కలు వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థ వారు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేశారు. బస్టాండ్, నిర్మల్ గిరి పుణ్యక్షేత్రం వద్ద వివిధ గ్రామాల నుండి వచ్చిన పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గల హైరిస్క్ ప్రాంతాలైన ఎగ్ ట్రే ఫ్యాక్టరీస్ , కొంతమంది సంచార జాతుల వారికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ఎవరైనా పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోని వారికి సోమవారం మంగళవారాలలో వైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి వారికి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,గౌరిపట్నం డాక్టర్ సతీష్, ఎ.శ్రీకృష్ణుడు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.అశోక్ వర్ధన్, హెల్త్ సూపర్వైజర్ ఈ కార్యక్రమం ను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎం. ఎల్ .హెచ్. పి , లు ఏ ఎన్ ఎమ్. లు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంటావారిగూడెంలో : నిండు జీవితానికి రెండు చుక్కలు రక్ష అని నల్లజర్ల మండల టిడిపి అధ్యక్షుడు తాతిని సత్యనారాయణ అన్నారు. గంటా వారి గూడెంలో పెద్ద రామాలయం వద్ద పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడిపి అధ్యక్షులు గంటా సతీష్ కుమార్, మారం సత్యనారాయణ, గారపాటి ప్రసాద్, గోపాలపురం నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



పోతవరంలో : నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలో పల్స్ పోలియో కేంద్రంలో పోలియో చుక్కలు వేశారు. టిడిపి నాయకులు గ్రామ ఉప సర్పంచ్ ఏలేటి సత్యనారాయణ (జెడి), వైద్య అధికారి డాక్టర్ చదలవాడ శైలజ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం : పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు రెండు చుక్కలు వేయించి పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గల్ల రాజు మనోహర్ తెలిపారు. ఆదివారం మండలంలోని హుకుంపేట అన్నదేవరపేట పి హెచ్ సి పరిధిలో గల చిన్న పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గోపాలపురంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీడీవో రాజ్ మనోహర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కొరకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తూ కొట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి తల్లి తన బిడ్డకు వ్యాక్సినేషన్ వేయించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుకోవ టానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పడమటి శ్రీనివాసరావు, ఈలీ శరత్ బాబు, మద్దిపాటి రమేష్ బాబు, వైద్యులు డాక్టర్ పి. స్వర్ణలత, బి. నవ్య శ్రీ, బి.వి.వి దుర్గాభవాని, ఎన్. గాయత్రి, పీహెచ్ఎన్ లు బి. మల్లికార్జునరావు, అమరావతి, కే. పద్మ, రూతమ్మ, శ్యాంబాబు, సూపర్వైజర్లు భాష, కృష్ణవేణి, త్రిమూర్తులు, వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పందుల గోల.. సమస్య పరిష్కారం కాదా?

- అదే దారిలో వీధి కుక్కల బెడద
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం పెడచెవినపెడుతున్న స్థానిక సంస్థల అధికారులు

విశాలాంధ్ర- కొవ్వూరు: జిల్లాలో పట్టణాలు, గ్రామాల్లో పందుల సంచారం.. వీధి కుక్కల స్వైర్య విహారం.. కుక్కల దాడిలో బాలుడు, బాలికల మృతి అన్న వార్తలు తరచూ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వింటూనే ఉంటున్నాం. మరి కొందరి ప్రజలు, వివిధ సంఘాల వారు మేజిస్ట్రేట్ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేస్తూనే ఉన్నారు. ఫలితంగా సుప్రీంకోర్టు ఇటీవల అన్ని రాష్ట్రాల అధికారులకు మార్గదర్శకాలు, సూచనలు ఇస్తూ తీర్పులు సైతం ఇచ్చింది. కానీ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అధికారులు చెవులకు ఇవేమీ వినపడటం లేదు. ఆ ఏముందిలే కోర్టులో జడ్జిలు కుర్చీలో కూర్చుని తీర్పులు ఇస్తుంటారు. వీటిని తాము పాటించాలా అంటూ ధర్నాలకు పోతుంటారు. గత జగన్ ప్రభుత్వం కోర్టుల తీర్పును పాటించకపోవడంతో రాష్ట్రస్థాయి పోలీసు, రెవెన్యూ బాస్లు కోర్టుమెట్లు ఎక్కి మొట్టికాయలు తిన్నారు. అయినా సరే వారి తీరులో ఏ మాత్రం మార్పు కాన రావడం లేదు. రాష్ట్రస్థాయి అధికారులు ఆ విధంగా ఉంటే మనకెందుకులే అని స్థానిక సంస్థల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వీరికి కూడా కోర్టు మొట్టికాయలు వేసి కోర్టు మెట్లు ఎక్కిస్తే గాని వీరిలో కూడా మార్పు రాదని ప్రజలు భావిస్తున్నారు. మరి కొందరు అధికారులనైతే సస్పెండ్ చేస్తే గాని వారి తీరు మారదని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఉదాహరణకు ఇటీవల కొవ్వూరులో పలు పాఠశాలల్లో పందులు దూరాయని విశాలాంధ్ర పత్రిక ఒక వార్తను ప్రచురించింది. ఈ వార్తపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు సైతం ఆయా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తీరా చూస్తే ఈ పందుల వ్యవహారం రెండు రోజులు సద్దుమణిగింది. మరల మూడో రోజు నుంచి షరా మామూలే. నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల వద్ద పందులు విచ్చల విడిగా సంచరిస్తుంటే ఎక్కడ తమ పిల్లల పైకి దాడి చేస్తాయోనని ఆందోళన వ్యక్తం చేస్తూ మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. మున్సిపల్ పంచాయతీ అధికారులు మాత్రం కార్యాలయ గదుల్లో ఏసి రూముల్లో ఉంటూ ఫైల్ పై సంతకాలు పెట్టడమే తమ డ్యూటీ అనుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించటం లేదు. ఆ ఫైల్ ద్వారా తమకు ఎంత కమిషన్ వస్తుందో చూసుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు స్థానిక సంస్థలలో ముఖ్యమైన విభాగం మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ చూడాల్సిన బాధ్యతలు గల అధికారులు ఈ విధమైన నిర్లక్ష్య ధోరణిని అవలంబించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వివిధ రూపాలలో స్థానిక సంస్థలకు పన్నులను చెల్లించడం ద్వారా వాటిని బలోపేతం చేస్తుంటే, తాము చెల్లించిన సొమ్ముల ద్వారా జీతాలు తీసుకుంటూ తమకు న్యాయం చేయకపోవడం ఏమిటి అని ప్రజలు వాపోతున్నారు.

సీపీఐ శత వసంతాలను జయప్రదం చేయండి

సీపీఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : స్థానిక తాడితోటలో సీపీఐ ట్రాన్స్ పోర్ట్ సెక్షన్ శాఖ సమావేశం ట్రాన్స్ పోర్ట్ సెక్షన్ అధ్యక్షులు శాఖా కార్యదర్శి గుమ్ములూరి సత్యనారా యణ అధ్యక్షతన జరిగింది. ఈ నెల 26 వ తేదీకి సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకొని 101 సంవత్సరంలోకి అడుగు పెట్ట బోతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శతవార్షికోత్సవాలు జరుగుతున్నాయని, ఈ సందర్భంగా పార్టీ శాఖలు ఉన్న అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో సీపీఐ తోరణాలతో అలంకరించి పార్టీ పతాకాలను ఆవిష్కరించాలని ఆయన కోరారు. పార్టీ చరిత్ర, వంద సంత్సరాల పార్టీ ప్రయాణంలో సీపీఐ పోరాటాలు, త్యాగాలు, విజయాలు ప్రజలకు వివరించాలన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సీపీఐ పాత్ర మరువలేనిదని, సంపూర్ణ స్వాతంత్రానికి పిలుపు నిచ్చిన మొట్టమొదటి ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ అని తెలిపారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, పేరు మార్చి నిర్వీర్యం చెయ్యటానికి కేంద్రం చట్టం చేసిందని, దానికి వ్యతిరేకంగా సోమవారం నిర్వహించే నిరసనలను జయప్రదం చెయ్యాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చటంవల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా జనవరి 18వ తేదీన ఖమ్మంలో 5 లక్షల మందితో ప్రదర్శన, భారీ బహిరంగ సభ జరుగుతుందని దానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపిచ్చారు. సమావేశం లో పార్టీ నగర కార్యదర్శి వి. కొండలరావు, జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్పా రమణ, పార్టీ సీనియర్ నాయకులు నల్లా రామారావు మాట్లాడారు. కార్యక్రమంలో కల్లి భగవాన్ రెడ్డి, కాళ్ళ అప్పల్నాయుడు, బొండా నాగేశ్వరరావు, సిరపరుపు రామానాయుడు, పిట్టా రమణ, అల్లు అవతారం, బొండా వెంకటేశ్వరరావు, దాకవరపు సత్తిబాబు, మంతెన చిరంజీవి, వారాడి దేవుడు బాబు, పి.దుర్గాప్రసాద్, పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- అట్టహాసంగా జిఎస్ఎల్ స్నాతకోత్సవం
- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ చైర్మన్ వై.డి. రామారావు



విశాలాంధ్ర - రాజానగరం : విద్యార్థులు ప్రతిఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ చైర్మన్ వైడి.రామారావు అన్నారు. రాజానగరం మండలంలోని జిఎస్ఎల్ దంత వైద్య కళాశాలలో విద్యాసంస్థల అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో జిఎస్ఎల్ దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్ అధ్యక్షతన ఈ నెల 20న జరిగిన స్నాతకోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొనా లని సూచించారు. వైద్య వృత్తిలో రాణిస్తున్న విద్యార్థులు కేవలం ఆసుపత్రులకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా పేదలకు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఇటీవలే పిఠాపురంలో జిఎస్ఎల్ విద్యార్థులు నిర్వహించిన దంత వైద్య శిబిరాన్ని ప్రశంసించారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పి.రామచంద్ర రాజు మాట్లాడుతూ జిఎస్ఎల్ అందించిన నాణ్యమైన విద్య, క్రమశిక్షణ మరియు విలువలు విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పునాదులని కొనియాడారు. జిఎస్ఎల్ విద్యా సంస్థలు అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు మాట్లాడుతూ పట్టా అందుకున్న భావి వైద్యులు భవిష్యత్తులో తమ ఆసుపత్రికి వచ్చే రోగులకు క్రమశిక్షణతో సేవలు అందించాలని, హస్తవాసి వైద్యులుగా ప్రసిద్ధిగాంచాలని ఆకాంక్షించారు. రెడ్‌క్రాస్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ తరుణ్ గోగినేని, ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్ ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. పలువురు గోల్డ్‌మెడల్స్ సాధించారు. స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ విద్యాసంస్థల అధ్యాపకులు,వివిధ శాఖల అధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు



విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు నియోజక వర్గం పెరవలిలో జరిగిన అమరజీవి జలధార వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అతి తక్కువ సమయంలో అహర్నిశలు పనిచేసి పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీస్ సిబ్బందికి, స్థానిక ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులు కార్యకర్తలకు, జన సైనికులు, వీర మహిళలకు, మీడియా ప్రతినిధులకు, ప్రజానీకానికి మంత్రి కందుల దుర్గేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఆద్యంతం అద్భుతంగా జరిగిందని తెలిపారు.అందరి ప్రోత్సాహం కూటమి ప్రభుత్వంపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు పోలియో చుక్కలు: ఎమ్మెల్యే బలరామకృష్ణ

- ఘనంగా ప్రారంభమైన పల్స్ పోలియో చుక్కలు
- నియోజకవర్గంలో 97 శాతం పూర్తి

విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం : చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు పోలియో చుక్కలు ద్వారా శక్తిని పెంచి, అంటూ వ్యాధులు రాకుండా కాపాడుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు. జాతీయ రోగనిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంతో పాటు వివిధ గ్రామాల్లో పల్స్ పోలియో డ్రైవ్ ను ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ,జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మీ ఆదివారం ప్రారంభించారు. కోరుకొండ మండలంలోని దోసకాలయలపల్లి గ్రామంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి ప్రారంభించారు.దీనిలో భాగంగా రాజానగరం పి.హెచ్.సీలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రామ్ భాస్కర్ గట్టి ఆధ్వర్యంలో పలువురు చిన్నారులకు ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదేళ్ల లోపు ఉండే పిల్లల్లో ఇతర సమూహాల కంటే వైరస్ బారిన పడే అవకాశం అధికంగా ఉండేదని,పోలియో వ్యాక్సిన్ 1953లో కనుగొనగా 1957లో అందుబాటులోకి వచ్చిందన్నారు. పోలియో మహమ్మారిని నియోజకవర్గ వ్యాప్తంగా తరిమికొట్టాలని అందుకు ఐదేళ్ల లోపు చిన్నారుల్లో పోలియో వ్యాధి నియంత్రణకు రెండు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. రాజానగరం పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ రామ్ భాస్కర్ గట్టి మాట్లాడుతూ తమ పరిధిలో పల్స్ పోలియో చుక్కలు 96 శాతం వేయడం జరిగిందని,మిగతా చిన్నారులకు రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సీతానగరం మండలంలో 96 శాతం పూర్తయ్యిందని వైద్యులు మండల వైద్య అధికారి డాక్టర్ చైతన్య చెప్పారు.కోరుకొండ మండలంలో 98 శాతం పూర్తయ్యిందని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యులు డాక్టర్ సిహెచ్ వెంకటలక్ష్మి, డాక్టర్ టి.యు.ఏంజిల్,ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ నీలపాల అరవ రాజు,ఏఎంసి డైరెక్టర్ సైతిని లక్ష్మీ, నాయకులు తోట రామకృష్ణ,సైతిని చల్లారావు,వడ్డీ చిన్న,గళ్ళ రంగ, ఉండమట్ల రాజా, సీతానగరం సొసైటీ అధ్యక్షుడు మట్టా వెంకటేశ్వరరావు, టీడీపి నాయకులు వలవల రాజా, పెందుర్తి అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

కష్టంతోనే అదృష్టం వరిస్తుంది

- అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్
- అంబరాన్నంటిన డిపిఎస్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రాజానగరం : జీవితంలో కష్టపడకుండా అదృష్టం రాదని,మన కష్టంతోనే అదృష్టం వరిస్తుందని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, బాల మేధావి, యంగెస్ట్ పిహెచ్డి హోల్డర్ నైనా జైస్వాల్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజా నగరం మండలంలోని దివాన్ చెరువు గ్రామంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఛైర్మన్ జె.ఉదయ్ భాస్కర్, వైస్ చైర్మన్ చలుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సబ్రంగ్ ది కార్నివాల్ పేరుతో జరిగిన స్కూల్ 7వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నైనా జైస్వాల్ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులను తిలకించారు. స్కూల్ కోచ్ చరణ్ కార్తీక్‌తో కలిసి కొద్దిసేపు టేబుల్ టెన్నిస్ ఆడి అందర్నీ మైమరిపించారు. హైదరాబాద్ నుండి స్టెమ్ఎక్స్‌కు చెందిన ఆది మోహన్ రెడ్డి నిర్వహించిన డిపిఎస్ రోబోటిక్ మరియు ఏఐ డాగ్ షో విన్యాసాలు అందర్నీ అలరించాయి.దీనిలో భాగంగా విద్యార్థులు , తల్లిదండ్రులు నైనా తో కలిసి సెల్ఫీలు తీసుకున్నారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే కష్టపడే తత్వం అలవర్చుకోవాలన్నారు. తాను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అతి చిన్న వయస్సులో పిహెచ్డి పూర్తి చేశానని,ప్రస్తుతం మాస్టర్ ఆఫ్ లాస్ అభ్యసిస్తున్నానని, భవిష్యత్తులో న్యాయ శాస్త్రం, న్యాయవ్యవస్థ, న్యాయమూర్తి వైపు అధ్యయనం చెయ్యడమే తమ లక్ష్యమన్నారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో డిపిఎస్ డైరెక్టర్లు జె.కరుణ్ దీప్, చలుమూరు శ్రీకాంత్, ప్రముఖ వైద్యులు సూర్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చలుమూరి తులసి రామ్మోహన్,డాక్టర్ చలుమూరి అనురాధ, అధ్యాపకులు,వివిధ శాఖల అధిపతులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన రాజానగరంలోని వైఎస్సార్ కూడలి వద్ద పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిపారు.దీనిలో భాగంగా భారీ కేకు కోసి కార్యకర్తలకు, అభిమానాలు తినిపించారు.తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, జడ్పీటీసీ సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న లు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుందేటి ప్రసాద్,ఉప సర్పంచ్ కొల్లి వీర్రాజు,నాయకులు ప్రగడ చక్రి, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో : సీతానగరం మండలం కాటవరం కో కన్వీనర్ కరుటూరి హరిబాబు, సీతానగరం మదర్ థెరిస్సా సెంటర్లో వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ బాబు ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా హాజరై కేకు కోసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందుర్తి దేవదాసు, వలవల వెంకట రాజు, మట్టా వసంతరావు, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, మట్టా నాని, ద్వారంపూడి రామకృష్ణ, కొండ్రపు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు దేవరపల్లి మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కేక్‌ని కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు అందజేశారు. దేవరపల్లి బస్టాండ్ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఏర్పాటు చేసిన జగన్మోహన్ రెడ్డి బర్త్ డే కేక్ ను దేవరపల్లి ఎంపీపీ దుర్గారావు దేవరపల్లి సర్పంచ్ కడిమి వీర కుమారి కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గిన గంగాధర్‌రావు, కవల శ్రీను, పచ్చ రాంగోపాల్, కడిమి రాజు, సిద్ధ సూర్యారావు, కామిశెట్టి దుర్గారావు, వెలగా శ్రీను, తంగేళ్ల మునిస్వామి కామిశెట్టి శిరోమణి పల్లికొండ రామలక్ష్మి మహాలక్ష్మి, కే లక్ష్మి పి సురేష్ పి మౌనిక మరపట్ల జెట్టి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మానవతకు డాక్టర్ సుమంత్ రూ. 50వేలు అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి: డాక్టర్ సుమంత్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు కడియం సుమంత్ దేవరపల్లి మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కమిటీ సభ్యులు బల్ల సూర్యచక్రంకు డాక్టర్ సుమంత్ జన్మదిన సందర్భంగా ఆదివారం డాక్టర్ సుమంత్ దేవరపల్లి మండల మానవత స్వచ్ఛందసేవా సంస్థకు 50 వేల రూపాయలు అందజేశారు . ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛందసేవా సంస్థ జిల్లా కమిటీ సభ్యులు బల్లసూర్య చక్రం మాట్లాడుతూ డాక్టర్ సుమంత్ జన్మదినం పురస్కరించుకుని దేవరపల్లి మానవత స్వచ్ఛంద సేవ సంస్థకు 50 వేల రూపాయలు అందించడం చాలా సంతోషం అన్నారు. సేవా కార్యక్రమాలు చేయటానికి ఆయన వంతు సహాయం చేయడం అభినంద నీయమన్నారు. డాక్టర్ సుమంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పోలియోను పూర్తిగా నిర్మూలించాలి

విశాలాంధ్ర - అనపర్తి: దేశంలో పోలియోను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు వయసున్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఒక్క బిడ్డ కూడా పోలియో చుక్కల నుండి మిగలకుండా చూడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అనపర్తి మండలంలో ప్రతి గ్రామం, ప్రతి వీధిలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, అనపర్తి మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

వాడవాడలా పల్స్‌పోలియో

విశాలాంధ్ర- పెరవలి : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలోని కానూరు గ్రామంలో పల్స్ పోలియో కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బావన మధు పూర్ణచందు సందర్శించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. సర్పంచ్ మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధి నుండి చిన్నారులను రక్షించడానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైన దన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు మెంబర్ బూరుగుపల్లి రాజు, కానూరు జనసేన పార్టీ అధ్యక్షుడు రంకిరెడ్డి ప్రసాద్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా విస్తృత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మారేళ్ళమూడిలో : తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం మారేళ్ళ ముడి గ్రామంలో జరిగిన పల్స్ పోలియో కేంద్రంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ప్రగడ శ్రీనివాసరావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండల బిసి సెల్ అధ్యక్షులు జట్టి రామకృష్ణ, నల్లజర్ల మండలం ఐటిడిపి ప్రధాన కార్యదర్శి వీరమల్లు అజయ్, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి
కాకినాడ జిల్లా

నేడు యధావిధిగా పీజీఆర్ఎస్ : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం డిసెంబర్ 22న యధావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 22, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 01 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించారన్నారు. పీజీఆర్ఎస్‌కి రాలేని అర్జీదారులు వారి యొక్క అర్జీలు Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వాసులు పీజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కోరారు.

54 లక్షల మందికి పిల్లలకు పోలియో చుక్కలు

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో 54 లక్షల మందికి పైగా పిల్లలకు నేడు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం కాకినాడ రామారావుపేటలో గల పట్టణ ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ యాదవ్.. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఇతర అధికారులతో కలిసి హాజరై, ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని జిల్లాల్లో 98,99,300 డోస్‌లు అందుబాటులో ఉంచామన్నారు. 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా పటిష్ట చర్యలు చేపట్టమన్నారు. కేంద్రప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,07,663 మంది 5 ఏళ్ల లోపు పిల్లలకు 38,267 బూత్‌లలో పోలియో చుక్కలు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం 98,99,300 డోస్‌లను అన్ని జిల్లాలలో అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అన్ని జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. రాష్ట్రంలో అన్ని వైద్యశాలలో, ప్రాథమిక వైద్యశాలలు, పాఠశాలలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, మేళాలు, బజార్‌లు, పర్యాటక ప్రదేశాలలో 1140 మొబైల్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇమ్యునైజేషన్ ప్రోగ్రాంలో భాగంగా 5ఏళ్ల లోపు పిల్లలందరికీ (పుట్టగానే, 6 వారాలకు, 10 వారాలకు, 14 వరాలకు, 16 నెలలకు) 5 డోస్‌ల పోలియో (ఓపీవీ) చుక్కల్ని వేస్తున్నరన్నారు. పల్స్ పోలియో రోజున చిన్నారులకు వేసే రెండు చుక్కలు వారి నిండు జీవితానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు. ఈ పోలియో దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయిలో (ఎఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీ వర్కర్, స్టాఫ్ నర్సుల బృందం) పిల్లలకు పోలియో చుక్కల్ని వేస్తారని, ఈ రోజ 1704 మంది మెడికల్ అధికారులు, 39,494 మంది ఇతరులు (ఫార్మసిస్టులు, నర్సింగ్ విద్యార్థులు, ఇతర సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు), 4206 మంది పర్యవేక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి అన్నారు. పలు కారణాలవల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయిన పిల్లలకు తిరిగి ఈ నెల 23, 24 తేదీలలో సంచార జాతులు నివసించే ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు, ఇటుక క్షేత్రాలు, ఇతర వలస ప్రాంతాలు కవర్ చేయడానికి 1854 మొబైల్ బృందాలు పర్యటించి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ జె నరసింహ నాయక్, డీసిహెచ్ఎస్ లావణ్య కుమారి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వైడి రామారావు, నాయకులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో పల్స్ పోలియో

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : ఆదివారం 29వ డివిజన్ నందు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం పోలియో నివారణే ధ్యేయంగా స్థానిక 29వ డివిజన్‌లో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 29వ డివిజన్లోని ప్రజలు చిన్న పిల్లల్ని ఉదయం నుంచే పల్స్ పోలియో కేంద్రానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు. వార్డ్ ఇంచార్జి అమలకంటి బలరాం, టౌన్ యూత్ ప్రెసిడెంట్ చింతలపూడి రవికుమార్, బిజెపి ఇన్చార్జ్ చెక్కా రమేష్, సిఐ ఇంచార్జ్ చింతలపూడి మణికంఠ, ఆటో గూడ్స్ యూనియన్ ప్రెసిడెంట్ రమణ, చెక్కపల్లి బుజ్జి, కొమ్మిరెడ్డి శ్రీనివాస్, జనసేన సీనియర్ నాయకులు కరకవలస పద్మావతి, కన్వీనర్స్ కోన పద్మవతి, కరకవలస వీర నాగమణి, గొల్లపూడి మంగ దుర్గ, కరకవలస పద్మావతి, ఉమా, బ్యానర్ రాజు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జగ్గంపేట పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండ లాల నాయకులు కార్యకర్తలు ప్రస్తుత ఎంపీటీసీలు, పలువురు సర్పంచులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మెగా రక్తదాన శిబిరం జగ్గంపేట వైసీపీ పార్టీ కార్యాలయంలోనే స్వయంగా దగ్గరుండి నిర్వహించారు. రక్తదాన శిబిరం ప్రారంభించే ముందు జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు పార్టీ కార్యకర్తలు నాయకులు తెలుపుతూ కేకు కటింగ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో తనతో పాటు ఉన్న ప్రతి కార్యకర్త, నాయకుడు పూర్తి ఆత్మవిశ్వాసంతో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరయ్యారన్నారు. పార్టీ ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గంలోని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. దాంట్లో భాగంగానే కోటి సంతకాల సేకరణ తీసుకోవడం జరిగిందన్నారు. తమ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడం కూటమి ప్రభుత్వం చేస్తుంది అన్యాయమన్నారు. సేకరించిన బ్లడ్ గ్రూపులను ఏజెన్సీలో అవసరమైన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ అంటే జగన్ కంచుకోట అని ఈ సందర్భంగా ఆయన ఘంటాపరంగా తెలిపారు. పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 96శాతం పల్స్ పోలియో

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం 26 బూతులు ద్వారా వ్యాక్సిన్ వేయడం జరిగిందని 96% పల్స్ పోలియో పూర్తిగా అవ్వడం జరిగిందని వైద్యాధికారి సరేష్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెండు మూడు సెంటర్లలో ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడానికి సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ సరేష్ తెలిపారు. ఎంపీడీవో హరికృష్ణ సత్యారెడ్డి మరియు ఆయా గ్రామ సర్పంచులు, పంచాయతీ సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ జగన్ జన్మదినం

విశాలాంధ్ర - రౌతులపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని మండల కేంద్రమైన రౌతులపూడిలో ఘనంగా నిర్వహించారు. వాసిరెడ్డి జమెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుక కార్యక్రమానికి ప్రత్తిపాడు వైయస్సార్ పార్టీ నాయకులు ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

చిన్నారుల భవితకు 'రెండు చుక్కలు' రక్ష

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : భావి భారత పౌరులైన చిన్నారులను పోలియో మహమ్మారి నుండి రక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రుల పై ఉందని, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయి ంచాలని మాజీ జడ్పీటీసీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వ రరావు పిలుపునిచ్చారు. ఆదివారం కాకినాడ రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. మండలంలోని చీడిగ, ఇంద్రపాలెం, గంగనాపల్లి, స్వామి నగర్ వంటి ప్రాంతా ల్లోని ఎస్ఆర్ఎంటీ హెల్త్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శిం చారు. వైద్యారోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేస్తున్న కృషిని కొని యాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వరరావుతో పాటు స్థానిక నాయకులు కొండా వినాయక్, శ్రీరాములు గవర, సూరంపూడి రాజు, దమ్ము సూకరాజు, కర్రి శంకర్, భాస్కర్ నమ్మి, దొడ్డి రాము, కుడుపూడి వీరబాబు, మలిచట్ల వరలక్ష్మి వంటి ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు భారీ సంఖ్యలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పోలియో చుక్కలతోనే అంగవైకల్య నిర్మూలన : ఎమ్మెల్యే సత్యప్రభ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : చిన్నారుల ఆరోగ్య రక్షణ, అంగ వైకల్య నిర్మూలన కోసం పోలియో చుక్కలు తప్పనిసరి అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపులు సత్యప్రభ రాజా చెప్పారు. మండలంలోని పెద్దిపాలెం, రాచపల్లి, శాంతి ఆశ్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల పరిధిలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. పెదశంకర్లపూడి ప్రాథమిక పాఠశాల వద్ద పెద్దిపాలెం పీహెచ్సీ వైద్యాధికారి యశస్వి కొండేపూడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తుందని చెప్పారు. డాక్టర్ యశస్వి మాట్లాడుతూ పోలియో బారిన పడకుండా ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించుకో వాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఆయా కేంద్రాల వద్ద పోలియో చుక్కలు వేసినట్లుగా ఆయన వివరించారు. క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరికి పోలీసులు వేయడం జరుగుతుంద న్నారు. అలాగే ప్రత్తిపాడు మునసీబు రామాలయం వద్ద కూడా ఎమ్మెల్యే సత్యప్రభ చిన్నారులకు పోలియో చుక్కల వేశారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి పిహెచ్సి ప్రధాన వైద్య అధికారి డాక్టర్ గీతా సుధా, హెల్త్ సూపర్వైజర్ రామిశెట్టి రాంబాబు, రాష్ట్ర ఖాదీ, గ్రామీణ ఇండస్ట్రీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, సిహెచ్సి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని, మదినే దొరబాబు, లొండ వెంకటేష్, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కాకినాడ రూరల్ : మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడలో క్రిస్మస్ వేడుకలను అత్యంత ఉత్సాహభరితంగా మరియు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేవ. డా . జోసెఫ్ బెన్నీ పాల్గొని క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. యేసుక్రీస్తు జన్మించిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ప్రేమ, శాంతి, త్యాగం మరియు సేవాభావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యేసు బోధనలను తమ జీవితాల్లో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ శుభాకర రావు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ సమాజంలో మానవీయ విలువలను పెంపొందించే పండుగ అని అన్నారు. రోగుల సేవే తమకు పరమార్థ మని, మెడికవర్ హాస్పిటల్స్ ఆరోగ్య సంరక్షణలో నాణ్యతతో పాటు మానవత్వాన్ని కూడా పాటిస్తుం దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు, నర్సులు, సిబ్బంది అందరూ కుటుంబ సభ్యుల్లా కలిసి క్రిస్మస్ వేడుకను జరుపుకోవడం ఆనందకరమని చెప్పారు. క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణాన్ని రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేయగా, క్రిస్మస్ కేక్ కట్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ స్టాఫ్, సపోర్టివ్ స్టాఫ్ మరియు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. మెడికవర్ హాస్పిటల్స్ సమాజానికి ఎల్లప్పుడూ సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగు తుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి విభాగాధిప తులు, సీనియర్ డాక్టర్లు, నర్సింగ్ సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రీయ కోణంలో ఆలోచించకపోవడమే మూఢనమ్మకానికి పునాది!

విశాలాంధ్ర-కాకినాడసిటీ: శాస్త్రీయ కోణంలో ఆలోచించకపోవడమే మూఢనమ్మకానికి పునాది అని సిసిఎంబి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వేగేశ్న రాధా అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 23 వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కాకినాడలోని జెఎన్టియుకె విశ్వవిద్యాలయం నందు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కె యస్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ సంబరాల ప్రారంభసభకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వేగేశ్న రాధా మాట్లాడుతూ జీవజాతిలో మానవజాతి మాత్రమే క్యూరియాసిటీతో ఉంటుందనీ, ప్రతి విషయాన్ని పరిశీలించడం ద్వారా, ప్రయోగాల ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకుపోగలుగుతామన్నారు. సమాజంలో సైంటిస్టులు మాత్రమే విభిన్న కోణాలలో ఆలోచించగలరని తెలియజేశారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెయస్ లక్ష్మణరావు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా విద్యార్థులలో చెకుముకి సైన్ సంబరాలను నిర్వహిస్తుందని, విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింపజేసేందుకు సైన్స్ పట్ల ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంపొందింపజేసేందుకు ఈ సంబరాల ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర చెకుముకి సైన్స్ సంబరాల ఆహ్వానసంఘ అధ్యక్షులు ఎం మురళీధర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కాకినాడ సీ పోర్ట్స్, మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింపచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర చెకుముకి కన్వీనర్ కేయంయంఆర్ ప్రసాద్, సిఎండి ఐఎం షరీఫ్, ఏడి డిఈఓ ఆఫీస్, కాదా వెంకటరమణ (సత్య స్కాన్ డైరెక్టర్), జి శ్యామ్(శ్యామ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్), డాక్టర్ టీవీ గోపీనాథ్, ఆలపాటి శ్రీనివాస్ డాక్టర్ చల్లా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా స్థాయి చెకుముకి సంబరాలలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విభాగాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల వన సమారాధన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ తోటల్లో కాకినాడ సిటీ,రూరల్ పాత్రికేయులు ఏడవ వన సమారాధన కార్యక్రమం ఉల్లాసభరితంగా వాతావరణంలో ఘనంగా జరిగింది. వివిధ ఆటలు, పాటలతో జర్నలిస్టులు ఉత్సాహంగా గడిపారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మంగా వెంకట శివరామకృష్ణ, డెంకాడ మోహన్‌ల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ పెరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని జర్నలిస్టులకు శుభాభినందనలు తెలియజేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, సీఎం చంద్రబాబు, డీప్యూటీసీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు, ఇళ్లస్థలాలు త్వరలోనే మంజూరు చేయనున్నట్లు వారు తెలిపారు. అతిథులను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కాకినాడ సిటీ అండ్ రూరల్ పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - పిఠాపురం : పోరాటయోధుడు కాపు జాతి ముద్దుబిడ్డ వంగవీటి మోహన్ రంగ విగ్రహాన్ని స్థానిక జగ్గయ్య చెరువు కాలనీలో జనసేన పార్టీ నాయకులు బాలిపల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలి అప్పారావు, బాలిపల్లి రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. పేద ప్రజలకు రంగా చేసిన సేవలను వారు కొనియాదారు.

సమస్యలు పరిష్కారం కోసం చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

ఏపీ ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల పిలుపు

విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం మండలం పెద్దాపురం ఒకటో వార్డు దమ్ముపేటలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దమ్ముపేట ప్రజలు ఆదివారం సమావేశమై తమ సమస్యలు పరిష్కరించాలంటూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ పెద్దాపురం ఒకటో వార్డు పరిధిలోని దమ్ముపేటలో గత 25 ఏళ్లుగా ప్రభుత్వ భూములలో ఇల్లు వేసుకుని సుమారు 150 మంది కుటుంబాలు జీవిస్తున్నారన్నారు. వారికి వ్యక్తిగత మరుగుదొడ్లు, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆ పేటలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటిక కూడా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దమ్ముపేటకు చేర్చి కొంతమందికి గతంలో ప్రభుత్వం 18 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలిచ్చారని, ఆ భూమి కోర్టులో వివాదం ఉండడం వలన నేటికీ ఇల్లు నిర్మించుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆ భూములపై ఈమధ్య కోర్టు వివాదం పరిష్కారమయిందని, ఆ భూముల్లో ఇళ్ళు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు హౌసింగ్ లోన్లు ఇప్పించి, పక్క ఇల్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కారానికి సోమవారం కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు, పీజీఆర్ఎస్ లో వినతి పత్రం అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ ధర్నాను రైతు కూలీ సంఘం శ్రేణులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏపీ ఆర్‌సిఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ప్రగతి శీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్‌సిఎస్ నాయకులు కోట వీరబాబు, కోట మంగారావు, దమ్ము సత్తిబాబు, పాలికి సత్తిబాబు, సిమ్మ ముసలయ్య తదితరులు నాయకత్వహించారు.

పోలియో రహిత సమాజమే ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సామర్లకోట : ఆరోగ్యవంతమైన బాలలే రేపటి బలమైన పౌరులుగా ఎదుగుతారని పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. సామర్లకోట బ్రౌన్ పేట సెంటర్ అంబేద్కర్ పార్కులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పిల్లలకు చక్కల మందు వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే దాదాపుగా 95 శాతం పోలియో రహిత దేశంగా భారతదేశం గుర్తింపు సాధించిందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య, అందుగుల మణికుమారి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, పిట్టా జానకి రామారావు, వైద్యులు, డాక్టర్ రమ్యప్రభ, స్టాఫ్‌నర్స్ స్వరాజ్యలక్ష్మి, దుర్గాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ యశోదాదేవి, ఫార్మసిస్ట్ రమణి, హెల్త్ అసిస్టెంట్ మహరాజ్, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రెండవ రోజు జర్నలిస్టుల శిక్షణ తరగతులు

- అకాడమి చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్

విశాలాంధ్ర-కాకినాడ/రామచంద్రపురం : జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు సిఆర్ మీడియా అకాడమీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నామని అకాడమి చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. రామచంద్ర పురం విఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో రెండో రోజు (ఆదివారం)జరిగిన పునశ్చరణ తరగతులు కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ద్రాక్షారామం పత్రికా విలేఖరి రమేశ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా పునశ్చరణ తరగతుల నిర్వహణ ఇందులో భాగమని ఆయన చెప్పారు. రెండోరోజు నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు ద్వారా నిర్వహించే పునశ్చరణ తరగతుల అంశాలను అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు. నేర్చుకోవాలనే తపన కలిగివుండడమే జర్నలిస్టుగా మనల్ని నిలబెడుతుందని ఆయన అన్నారు. "క్రైమ్ రిపోర్టింగ్‌లో మెలకువలు" అంశంపై శ్రీశైలం రమేష్ మాట్లాడుతూ సమాజం రెండో పార్శ్వాన్ని ఎత్తి చూపేవి "క్రైమ్ వార్తలు" అన్నారు. వీటివల్ల సమాజానికి పరోక్షంగా మేలు జరుగుతుందన్నారు. మంచి పదాలతో ఆసక్తికరంగా రాస్తే పాఠకులు చదువుతారన్నారు. మైనర్ల నేర వార్తలు రాసేటప్పుడు వారి పేర్లను రాయవద్దని ఆయన సూచించారు."ఫీచర్ రైటింగ్" (వార్తా కథనాలు) రాసే విధానాన్ని సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య వివరించారు. ప్రతీ విషయాన్ని దృశ్యంగా వివరించడమే "కథ" అని అన్నారు.జర్నలిస్టులు, డెస్కు మధ్య సమన్వయం చాలా అవసరమని "డెస్కతో సమన్వయం-రూరల్ రిపోర్టింగ్‌లో మెలకువలు" అంశంపై మాట్లాడిన డెస్క ఇన్చార్జి దేవగళ్ళ రామకృష్ణ పేర్కొన్నారు. కరోనా అనంతరం పేజీల సంఖ్య తగ్గడం వల్ల వార్తల సంఖ్య తగ్గిందని ఆయన తెలిపారు. జర్నలిస్టులు రాసే ప్రత్యేక కథనాలు వారి శైలిని ప్రభావితం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. పునశ్చరణ తరగతుల ముగింపులో జర్నలిస్టులకు సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు ఎం శ్రీరామమూర్తి సర్టిఫికెట్‌లు అందజేశారు.

రామానుజన్‌కు గణిత చదరంతో శుభాకాంక్షలు

43	26	37	32
36	33	42	27
30	35	28	45
29	44	31	34

విశాలాంధ్ర - గండేపల్లి : డిసెంబర్ 22 గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ (22- 12- 1887) జయంతి సందర్భంగా సామర్లకోట పట్టణానికి చెందిన జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ కుమారుడు భారత బాల భూషణ్ అవార్డు గ్రహీత బాల గణితావధాని తోటకూర సాయి వంశీ గణిత చదరంతో శుభాకాంక్షలు తెలిపారు. గణిత మేధావి రామానుజన్ 138వ జయంతి పురస్కరించుకొని ఎటుకూడినా 138 వచ్చే విధంగా మాయా చదరం రూపొందించడం ద్వారా సాయి వంశి గణితం పట్ల రామానుజన్ పట్ల తనకు గల అభిమానాన్ని చాటుకున్నాడు. అడ్డువరుసల మొత్తం, నిలువు వరుసలు మొత్తం, కర్ణాల మొత్తం ఇలా ఎటు కూడిన ఆ సంఖ్యల మొత్తం 138 వచ్చే విధంగా గణిత చదరం తయారు చేయడం విశేషం. బెంగుళూరులో ప్రముఖ మల్టీ నేషనల్ సంస్థ క్యాప్ జెమినిలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్న సాయి వంశీ జాతీయ పర్వదినాలలో, ప్రముఖుల పుట్టిన రోజున ఈ విధంగా గణిత చదరాలను రూపొందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ తన గణిత అభిమానాన్ని చాటుతూ ఉంటాడు.

ప్రతి ఒక్కరూ పిల్లలకు చుక్కలు వేయించాలి

విశాలాంధ్ర - కాకినాడ : చికిత్స కంటే నివారణ మేలు అని ప్రతి ఒక్కరు అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ చుక్కలు వేయించాలని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. కరప మండలం కరప ఎలిమెంటరీ స్కూల్ నందు తదుపరి కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చప్పిడి మాట్లాడుతూ 1972లో ఈ పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైందని ప్రభుత్వం పూర్తిస్థాయిలో పోలియోని నిర్మూలించడం జరిగిందని 2011-2014లో పూర్తిగా ఈ పోలియో మహమ్మారిని నిర్మూలించారు. అలాగే ప్రస్తుతం చికిత్స కంటే నివారణ మేలు అన్నట్టు ఈ పల్స్ పోలియో కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరాయంగా జరుపుతుండటం వలన ఈ పోలియో మైలిటిస్ వ్యాధి రాకుండా కాపాడగలిగారని దీనికి ప్రభుత్వానికి మోడీ, చంద్ర బాబు, పవన్, లోకేష్‌లకు ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఏంజిలినా వైద్య సిబ్బంది కరప మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవ్ వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షులు కోన వెంకటలక్ష్మి, జనసేన నాయకులు యాళ్ల పండు, బిజెపి నాయకులు కొటికలపూడి దుర్గారావు, రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. గొల్లప్రోలు అర్బన్ పీహెచ్‌సీ పరిధిలో 13 కేంద్రాలు, గొల్లప్రోలు రూరల్ పీహెచ్సి పరిధిలో 14 కేంద్రాలు, చేబ్రోలు పీహెచ్‌సీ పరిధిలో 21 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డిశంబరు 22,23 సోమ, మంగళవారాల్లో ఆరోగ్య, వైద్య సిబ్బంది ఇంటింటా సందర్శించి ఆదివారం వేయించుకోని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం జరుగుతుందని రూరల్ పీహెచ్సి డాక్టర్ సునీత మెర్సి తెలియజేశారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

గుర్రపుడెక్క తొలగింపు

విశాలాంధ్ర-రాజోలు : రాజోలు ఇరిగేషన్ పరిధిలో గల చింతలపల్లి మెయిన్ ఛానల్‌లో గూడపల్లి నెంబర్ వన్ నుండి విశ్వేశ్వరాయపురం వరకు సుమారు ఐదు కిలోమీటర్లు పంట కాలువ గుర్రపు డెక్కతో నిండి పోయింది. దీంతో సాగునీటి కోసం రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను పీసీసీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణ రాజు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ అధికారులు శనివారం పంట కాలువ గుర్రపు డెక్క తొలగింపు పనులను చేపట్టారు. రైతుల ఇబ్బందులను తొలగించాలని లక్ష్యంతో కృషి చేస్తున్న రాజోలు ఏఈ బి రమేష్ బాబు, గన్నవరం డిఈఈ వర ప్రసాదరాజు, అమలాపురం ఈఈ వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎస్ఈ గోపీనాథ్‌కు రైతుల తరపున గోపాలకృష్ణ రాజు ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర
డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

పోలియో రహితంగా తీర్చి దిద్దాలి

-ఎస్సీసెల్ అధ్యక్షులు కోనాల అంబేద్కర్

విశాలాంధ్ర - రావులపాలెం : గ్రామ స్థాయి నుండి దేశస్థాయి వరకు పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వామ్యం కావాలని కొత్తపేట నియోజకవర్గ యస్‌సిసెల్ అధ్యక్షులు కోనాల అంబేద్కర్ తెలిపారు. ఆదివారం మండలంలోని గ్రామాల్లో జాతీయ పోలియో నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. రావులపాలెంలోని బస్టాండ్ వద్ద నిర్వహించిన పోలియో కార్యక్రమంలో అంబేద్కర్ పాల్గొని పిల్లలకు పోలియోచుక్కలు వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు వయస్సు ఉన్న ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత గ్రామంగా, దేశంగా తీర్చి దిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. డా హసీనా మాట్లాడుతూ ఊబలంక పీహెచ్సీ పరిధిలో 3776 మంది చిన్నారులు లక్ష్యం కాగా 3525 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 93.3 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు వైద్యులు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఎమ్ఎల్‌హెచ్‌పి, సిహెచ్ఓ బట్టు మహేష్, ఏఎన్ఎంలు, ఆశాలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పోలియోను నిర్మూలించడమే ప్రభుత్వ ఉద్దేశం

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద ఆరోగ్య కార్యక్రమమని బండారులంక సర్పంచ్ పెనుమాల సునీత అన్నారు. ఆదివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ గౌతమి డాక్టర్ అమృతల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచి పెనుమాల సునీత ప్రారం భించారు. సర్పంచ్ మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా వారిని ఈ వ్యాధి నుండి రక్షించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి పుట్టినప్పటి నుండి 5 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. డాక్టర్ గౌతమి ప్రసంగిస్తూ పోలియో అన్నది వైరస్ వల్ల వచ్చే ప్రమాద కరమైన వ్యాధిని. ఇది ఒకసారి వస్తే కాళ్లు లేదా చేతులు చచ్చుబడిపోయేలా చేస్తుందన్నారు. దీనికి చికిత్స లేదనీ నివారణకు పోలియో చుక్కలు మాత్రమే మార్గమన్నారు. బస్టాండ్లలో ప్రధాన కోడళ్ళు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బూత్‌ల వద్ద చుక్కలు మందు వేస్తున్నా రన్నారు. బూత్ రోజున చుక్కలు వేయించుకోని పిల్లల కోసం, ఆరోగ్య కార్యకర్తలు తర్వాతి రెండు రోజుల్లో నేరుగా ఇంటికి వచ్చి చుక్కలు వేస్తారన్నారు. మీ బిడ్డకు ఇప్పటికే రెగ్యులర్ టీకా షెడ్యూల్‌లో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, పల్స్ పోలియో రోజున వేసే చుక్కలు మళ్లీ తప్పకుండా వేయించాలన్నారు. బిడ్డకు స్వల్ప జ్వరం లేదా జలుబు ఉన్నా సరే పోలియో చుక్కలు వేయించవచ్చునన్నారు. దీనివల్ల ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు. కార్యక్రమంలో వైద్యులు అమృత, గ్రామ పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, గ్రామ పెద్దలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అమలాపురం : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అమలాపురం నియోజకవర్గంలో ఇమ్మిడివరపుపాడు, కరక్కాయపేట, భూపయ్య అగ్రహారంలో ఆశ్రమాల్లో ఉన్న వివిధ ప్రతిభావంతులకు జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు కుంచే రమణారావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బెడ్ సీట్లు, చీరలు, ఫ్రూట్స్, బ్రెడ్స్ రమణారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కుడిపూడి భరత్ భూషణ్, వైసీపీ సీనియర్ నాయకులు వేగిరాజు సాయిరాజు, కుడిపూడి శాంతిభూషణ్, తోట శ్రీను, సాధనాల శ్రీను, పినిపే జయరాజ్, నక్క సంపత్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, గంట లక్ష్మీప్రసాద్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై పోరాడుతాం

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రజలకు ఓటమి ప్రభుత్వంలో ఎటువంటి సమస్య ఎదురైన వారికి వెన్నంటి ఉండి పోరాడుతామని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జగ్గంపేటలోని తన స్వగృహంలో పలువురికి కేక్ కటింగ్ నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలకు అభిమానులకు భోజన ఏర్పాటు చేశారు. మునుముందు ప్రజలకు వచ్చే సమస్య వచ్చిన పార్టీ తరపున ప్రజల తరపున పోరాటం కొనసాగించడంలో తనవంతు పాత్ర ఉంటుందన్నారు.

కిసాన్ వికాస పత్రం పడిపోయినది

గట్టి వైష్ణవి, D/o. రాంబాబు సంతోష్ నగర్ కొత్తపేటకు చెందిన నేను కొత్తపేట పోస్ట్ ఆఫీస్‌లో 1-9-2008లో రిజిస్టర్ నెంబర్ 13025, సర్టిఫికెట్ నెంబర్ 37 బిసి 433991, అకౌంట్ నెంబర్ 2252373680 సిఐఆర్ నెంబర్ 177814084 గల కిసాన్ వికాస్ పత్రం పొందిఉన్నాను ఇల్లుమారే సమయంలో ఆ బాండ్ పడిపోయినది దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సును సంప్రదించవలెను.

గట్టి వైష్ణవి, D/o.రాంబాబు,
D.No. 17-128, సంతోష్ నగర్ కొత్తపేట
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ నెంబర్ 9347984090

పల్స్ పోలియోను పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని బొబ్బర్లంక గ్రామ ంలో బొబ్బర్లంక హెల్త్ సెంటర్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను ఎంపిడిఓ సవివరంగా పరిశీలించారు. నమోదు పుస్తకాలు, సిబ్బంది హాజరు, అవసరమైన ఔషధాల లభ్యత వంటి అంశాలను తనిఖీ చేసి తగిన సూచనలు చేశారు. చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతి అర్హత గల చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమంపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. పోలియో చుక్కల ప్రాముఖ్యతను వివరించి తల్లిదండ్రులను చైతన్యపరచాలని సిబ్బందిని కోరారు. పోలియో రహిత భారతదేశ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సర్పంచ్ నరాలశెట్టి వెంకన్న సుబ్బలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు చల్లపూడి కుమారి, పంచాయితీ కార్యదర్శి వై యశ్వంత్‌తో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నిండు ప్రాణానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర - కరప : కరప మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని వేలంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కేంద్రాలలో కార్యక్రమాన్ని డాక్టర్ శ్రీనివాస నాయక్ నాయకులతో కలిసి ప్రారంభించారు. జీరో నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించాలని ఆయన పేర్కొన్నారు. తరువాత డోర్ టు డోర్ మెడికల్ సిబ్బంది మిగిలిన వారికి అందిస్తారని తెలిపారు. కరప పీహెచ్ నుంచి డాక్టర్ ఏంజెలినా దగ్గరుండి పోలియో చుక్కల అందించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు, హెచ్ విలు, తదితరు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం సెంటర్‌లో జరిగిన వైయస్ ఆర్సీపీ అధినేత, జననేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, వైయస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జున్నూరి బాబీ, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీ సీలు, సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

శ్రీ ఉమాకమండలేశ్వర కో-ఆపరేటివ్ బ్యాంక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఆత్రేయపురం : మండల కేంద్రంలోని ర్యాలి గ్రామంలో శ్రీ ఉమాకమండలేశ్వర కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు. బ్యాంక్ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు (22-29) మాట్లాడుతూ, సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు బ్యాంక్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమానికి కో-ఆపరేటివ్ బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆత్రేయపురం మండల జనసేనపార్టీ అధ్య క్షుడు చేకూరి కృష్ణంరాజు, జనసేన నాయకులు నామాల యేసు, యర్రంశెట్టి సత్తిబాబు (పార్టీ ఉపాధ్యక్షులు), బందెల శ్రీను (నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్), మాకా వీరన్న తదితరులు పాల్గొ న్నారు. అలాగే మెర్ల ఉదయ్ భాస్కర్ (కో-ఆపరేటివ్ బ్యాంక్ సీఈవో), బ్యాంక్ సిబ్బంది, జనసేన నాయకులు, ఈ వేడుకను విజయవంతం చేశారు.

ఆత్మీయ సంస్మరణ సభ

విశాలాంధ్ర-అమలాపురం : దివంగత మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుసుమ కృష్ణమూర్తి సంస్మరణ సభ ఆదివారం ముక్తేశ్వరం రోడ్డులో రాజ్‌కృష్ణ ఎంటర్ ప్రైజస్ గొడౌన్‌లో ఘనంగా జరిగింది. ముందుగా ఆయన చిత్ర పటానికి కుటుంబ సభ్యులు పలువురు రాజకీయ ప్రముఖులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. మూడుసార్లు అమలాపురం పార్లమెంట్ సభ్యులు పని చేసి కోనసీమ ప్రజానికంలో చెరగని ముద్రవేసుకున్న నాయకుడు కుసుమ కృష్ణమూర్తి అని, ఎంపీగా పని చేయడమే కాకుండా కోనసీమ అభివృద్ధికి బాటలువేసిన నాయకుడని, ఆనాటి ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను కోనసీమకు తీసుకు వచ్చిన ఘనత కృష్ణమూర్తికే దక్కిందని పేర్కొన్నారు. త్వరలో ఆయన విగ్రహాన్ని అమలాపురంలో ఏర్పాటు చేయాలని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డిబి లోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు అయితాబత్తుల బుచ్చి మహేశ్వరరావు, జివి హర్షకుమార్, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి చిట్టిబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి, బిజెపి కిసాన్ మోర్చా కార్యదర్శి నల్లా పవన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి నక్కా బాలయోగి, అమలాపురం మాజీ అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముషిణి రామకృష్ణ, వడ్డి ఏడుకొండలు, అయితాబత్తుల శుభాషిణి, బిల్లకుర్రు సర్పంచ్ నెల్లి లక్ష్మీ పతి, ఇసుకపట్ల రఘుబాబు, గిడ్ల వెంకటేశ్వరరావు, సాకుర్రు మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు తప్పనిసరి

విశాలాంధ్ర-ఐ పోలవరం : ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వైయస్ఆర్ పార్టీ మండలపార్టీ అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు(పెద్దన్నయ్య) అన్నారు. ఆదివారం పల్స్ పోలియో సందర్భంగా ఉదయాన్నే సమాజా బాధ్యతగా ప్రజలను చైతన్యం చేయాలనే ఉద్దేశ్యంతో పిన్నమ రాజు వెంకటపతిరాజు కేశనకుర్రు గ్రామంలో చాకిరేవు చెరువు దగ్గర గల కనకదుర్గమ్మ ఆలయంలో వైద్యసిబ్బంధి ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిభిరంలో పిల్లలుకు పోలియోచుక్కలు వేశారు.పిన్నమరాజు మాట్లాడుతూ పోలియోరహిత సమాజం అందరీబాధ్యత అని పేర్కొన్నారు. మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో తల్లితండ్రులు ఎలాంటి తప్పులు చెయ్యొద్దని, పోలియో ప్రతిసారి ప్రభుత్వం చెప్పినప్పుడు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ నాయకులు మోకా రవికుమార్, వైద్యసిబ్బంది ఉన్నారు.

రాంబాబుకు సన్మానం

విశాలాంధ్ర-కాట్రేనికోన : వేమన జన సమాఖ్య కమ్యూనిటీ హాలు అమలాపురంలో శ్రీ శ్రీ కళా వేదిక, కోనసీమ రచయితల సంఘం ఆధ్వర్య ంలో ఆదివారం జరిగిన కోనసీమ శతాధిక కవి సమ్మేళనంలో కాట్రేనికోనకు చెందిన ఉపాధ్యాయుడు, కవి చింతా రాంబాబు పాల్గొని కవితాగానం చేశారు. సాహిత్య రంగంలో విలువలతో నిండిన మంచి కవిత్వం రాస్తూ ఉన్నంతంగా ఎదుగుతున్న రాంబాబును పలువురు అభినందించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఏపీఎస్పీ కమాండెంట్ డా కొండా నరసింహారావు, శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షులు డా కత్తిమండ ప్రతాప్, కవి శ్రీనాథ వంశీయులు డా కావూరి శ్రీనివాసశర్మలు రాంబాబును సత్కరించారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని పార్టీ నాయకులు కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ కుండ అన్నపూర్ణ, కనుమూరి శీనురాజు, కప్పల శ్రీధర్, బోనం సాయిబాబా తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఐ పోలవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి మరియు వైయస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఐ పోలవరం మండలపార్టీ అధ్యక్షులు పిన్నమ రాజు వెంకటపతి రాజు(పెద్దన్నయ్య) ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఐ పోలవరం ఎస్సి, బిసి హాస్టల్ పిల్లలు విద్యార్థుల నడుమ జగన్ పుట్టినరోజును నాయకులు నిర్వహించి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటపతిరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతిచిన్న వయస్సులో ప్రజలందరి మన్నలలు పొంది, రాష్ట్రానికి సంక్షేమం అందించిన మహా నాయకుడు జగన్ అని తెలిపారు. బడి పిల్లలు భవిష్యత్ మార్చేసి అమ్మఒడి, నాడు-నేడు అంటూ విద్యార్థుల బదులను, గుడులుగా చేసి భవిష్యత్‌కు భరోసా కల్పించిన నేత వైయస్ జగన్ మోహన్‌అంటూ పిన్నమరాజు పేర్కొన్నారు. ఇలాంటి నాయకులు కొన్నాళ్ళు మళ్ళీ పారిపాలిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు, వివిధ రకాల పండ్లు, బ్రేడ్, నోట్ బుక్స్, పెన్నులు అందచేశారు. నియోజకవర్గ ఎస్సి సెల్ నాయకులు మోకా రవికుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందుకూరి రంగరాజు, వడ్డి గౌతమ్, పండు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ల

పోలియో రహిత సమాజమే లక్ష్యం

రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు

విశాలాంధ్ర-గండేపల్లి : రాష్ట్రంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు తెలిపారు. ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం గండేపల్లి మండలంలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో 38,267 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ 5 సంవత్సరాల లోపు పిల్లలను దగ్గరలోని పోలియో కేంద్రాలకు తీసుకు వెళ్లి టీకా వేయించాలని కోరారు. అలాగే 22,23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోహనరావు సూచించారు.కార్యక్రమంలో గండేపల్లి పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, బొల్ల సతీష్, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్వకేట్ రాజుకు న్యాయవాదుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర -అమలాపురం : అమలాపురం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మరియు సీనియర్ సభ్యులు కూచిమించి మల్లపరాజు 84వ పుట్టినరోజు సందర్భంగా, మన బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతపల్లి అజయ్ కుమార్ సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు కలసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కూచిమించి మల్లపరాజు, మన బార్ అసోసియేషన్‌తో తనకు గల సుమారు 61 సంవత్సరాల అనుబంధాన్ని గుర్తు చేస్తూ, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసి, తమ ఆశీర్వాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కూచిమించి మల్లపరాజు, బార్ అసోసియేషన్ అభివృద్ధి మరియు జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కొరకు ఒక ట్రస్ట్ ఏర్పాటు చేస్తూ, తన కుమారుడు మరియు మన సభ్యుడైన కూచిమించి శశిధర శ్రీరామ్ని చైర్మన్‌గా మరియు ఇతర న్యాయవాదులను సభ్యులుగా నియమించి, రూ.20లక్షలు జమ చేసి దాని వడ్డీని సంక్షేమానికి వినియోగించనున్నట్లు తెలిపారు. అలాగే, బార్ అసోసియేషన్ భవన అభివృద్ధి నిమిత్తం రూ.5లక్షలు, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం రూ.20లక్షలు మొత్తంపై ఒక సంవత్సరానికి వచ్చే వడ్డీగా రూ.1.20వేలను మన అధ్యక్షులు చింతపల్లి అజయ్ కుమార్‌కి త్వరలోనే అందచేయనున్నట్లు తేలిపారు. వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలుపుతూ సీనియర్ న్యాయవాది గౌరవనీయులు 6 కూచి మంచి మల్లపరాజు ఆయురారోగ్యాలతో సుఖముగా ఉండాలని కోరుకొంటూ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతపల్లి అజయ్ కుమార్ ఆశీర్వదించారు.

పోలియో మహమ్మారిని రూపు మాపుదాం

విశాలాంధ్ర -అమలాపురం రూరల్ : డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి నేషనల్ ఇమ్యూనిటీ డే సందర్భంగా ఆదివారం ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ మాట్లాడుతూ సాధారణంగా పిల్లలకి పోలియో డ్రాప్స్ 6 వారాలు, 10 వారాలు, 14 వారాలు ఇచ్చిన తర్వాత బూస్టర్ డోస్ ఇవ్వడం వలన ఇమ్యూనిటీ పెరిగి ఏ రోగన్నైనా ఎదుర్కునే శక్తి వస్తుందని అన్నారు. పోలియో డ్రాప్స్ నే ఓరల్ పోలియో వ్యాక్సిన్ (ఓపివి) అంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు అన్ని రాష్ట్రాల్లో రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. అంగ వైకల్యం లేని భారత్‌ను తయారు చేయాలని అన్ని రాష్ట్రాలు ప్రయత్నం చేస్తున్నాయి. పోలియో వైరస్ అంటు వ్యాధి గనుక తక్కువ రోగ నిరోధక శక్తి ఉన్న వారికి చుక్కలు వెయ్యక పోవడం వల్ల క్రిపుల్ డిసీస్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. పోలియో రహిత ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాకుండా భారత దేశ వ్యాప్తంగా సాధించి ప్రగతికి సాధించాలని సర్పంచ్ అన్నారు.

శ్రీశ్రీ కళా వేదికలో కొత్తపేట కవుల కవితా గానం

విశాలాంధ్ర - కొత్తపేట : శ్రీ శ్రీ కళావేదిక అమలాపురంలో నిర్వహించిన 160వ జాతీయ శతాధిక కవి గాయక సమ్మేళనంలో కొత్తపేట కవులు కవితా గానం చేసి ప్రతిభను కనబరిచారు. శ్రీ శ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాష సంస్కృతి శాఖ సంయుక్తా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కొత్తపేటకు చెందిన కవి, ప్రియదర్శిని బాలవిహార్ హైస్కూల్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్రదేవ్, కవి నటుడు అధ్యాపకుడు పాత్రికేయుడు డాక్టర్ వివివిఎస్ సుబ్బారావు, కవి ప్రభుత్వ ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కాజా మొహిద్దిన్ కవితా గానం చేసి అందరిని మెప్పించారు. దానిని పురస్కరించుకుని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళా రత్న డాక్టర్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్‌కుమార్, ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పీ కళారత్న డాక్టర్ కొండా నరసింహారావు దంపతులు శ్రీ శ్రీ కళావేదిక జిల్లా కన్వీనర్ బివివి సత్యనారాయణ, కళావేదిక గౌరవ సలహాదారు కావూరి శ్రీనివాస్ తదితరుల పూలమాలలు, శాలువాలు ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు.

హరిదాసులకు అడబాల ట్రస్ట్ ఘన నీరాజనం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ధనుర్మాస వేళ తెలుగు లోగిళ్లలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ, సంక్రాంతి సంప్రదాయానికి నిలువుటద్దంలా నిలిచే హరిదాసుల సేవలను అడబాల ట్రస్ట్ ఘనంగా సత్కరించింది. కాకినాడ రూరల్ రమణయ్యపేటలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో అడబాల ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో హరిదాసులకు నూతన వస్త్రాలను బహుకరించి గౌరవవందనం సమర్పించారు. గజగజ వణికించే చలిని సైతం లెక్కచేయకుండా వీధివీధినా భక్తిని పంచుతున్న వారి శ్రమను గుర్తించి గౌరవించడం మన సంస్కృతికి ఇచ్చే అసలైన గౌరవమని ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు చాటిచెప్పారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ, హరిదాసులను సాక్షాత్తు ఆ శ్రీకృష్ణ పరమాత్మకు ప్రతిరూపాలుగా అభివర్ణించారు. ధనుర్మాసం పొడవునా సూర్యోదయానికి ముందే నిద్రలేచి, తలపై అక్షయపాత్రను ధరించి, శ్రీకృష్ణుడు, గోదాదేవిలను స్మరిస్తూ తిరుప్పావై పఠించే హరిదాసుల సంప్రదాయం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. హరినామ సంకీర్తనలతో ప్రతి ఇంటిని పునీతం చేసే ఇలాంటి వారిని ఆదరించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ, అంతరించిపోతున్న అచ్చతెలుగు ఆచారాలను కాపాడుకోవాలనే లక్ష్యంతోనే ఈ సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హరిదాసుల కీర్తనలు, వారి విశిష్టమైన వేషధారణ సంక్రాంతి పండుగకు అసలైన నిండుదనాన్ని తీసుకువస్తాయని, ఆధ్యాత్మిక విలువలను గౌరవించడం తమ ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్యనారాయణ, పీవీ సత్యనారాయణతో పాటు పలువురు మహిళలు, స్థానికులు పాల్గొని హరిదాసులకు మర్యాదలు చేశారు. హరినామ స్మరణతో మార్మోగిన ఈ వేడుకను చూసి స్థానికులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర - పెదపూడి : పేద ప్రజల పక్షపాతి, సంక్షేమ పథకాల సారథి వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. జి మామిడాడ గ్రామంలో ఆదివారం జగన్మోహన్రెడ్డి 53వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో మోటార్బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పుట్టిన రోజు వేడుకలు ప్రజలకు ఒక పండుగరోజుగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజల మద్దతుతో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం.ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ జగనన్ను సీఎం చేయడానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా శ్రమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి చేసిన పాలనలో ప్రజలందరు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, గోపాలపురం, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గాం పరిశీలకుడు అద్దంకి ముక్తేశ్వరరావు, పార్టీ యువనేత చింతా దొరబాబు, ఎంపీపీ కేతా తులసి, స్థానిక సర్పంచ్ లంక మున్ని, పార్టీ గ్రామ కన్వీనర్ మేడపాటి తాతారెడ్డి, సబ్బెళ్ల మోహన్రెడ్డి, చింతా దొరబాబు యూత్. తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - కరప : కరప మండల గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు, మండల పార్టీ అధ్యక్షులు చింత ఈశ్వరరావు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగల బాలాజీ వందమంది పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, గోన శ్రీను, నక్క సత్తిబాబు, మేడిశేట్టి సత్తిబాబు, మద్దూరి భాస్కర్, సొసైటీ మాజీ అధ్యక్షులు నక్క వీరభద్రరావు, గొర్రెల వెంకన్న, కోల శ్రీను, తదితరు నాయకులు పాల్గొన్నారు.

రెండు చుక్కలు...రక్షణ కవచం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : నేటి బాలలే రేపటి పౌరులు వీరిని పోలియో మహమ్మారి నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జనసేన నాయకులు మాజీ ఎంపిటిసి పితాని వెంకటరాము ఆదివారం కాకినాడ రూరల్ మండల పరిధిలోని తూరంగి గ్రామంలో గ్రామ పంచాయతీలో పబ్లిక్ హెల్త్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి నాగఫణి బాబు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది డి మేరీ రత్నం, వి గోవర్ధన, ఎన్ వెంకటలక్ష్మి, యు బాలజ్యోతి, కే ఆదిలక్ష్మి పంచాయతీ బిల్ కలెక్టర్ తేజ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై నేడు శిక్షణ

విశాలాంధ్ర - పాలకోడేరు: 2025- 26 ఆర్‌జిఎస్ఏ సంవత్సర కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో సొంత ఆదాయ వనరులు మెరుగు పరచడానికి వ్యూహాలు- సాంకేతికతలను అప్గ్రేడ్ చేసేందుకు పన్ను పంచాయతీలు విస్తరించడం, నియంత్రణ అమలును బలోపేతం చేయడం, సర్వే మ్యాప్ వంటి సాంకేతిక అంశాలకు సంబంధించి జ్ఞానం, రికార్డుల డిజిటలైజేషన్ మెరుగైన ఆస్తి నిర్వహణ, సొంత ఆదాయ వనరులను బలోపేతం చేయడం వంటి అంశాలపై మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9:30 నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాలకోడేరు ఎంపీడీవో వి. రెడ్డయ్య తెలిపారు. దీనికి సంబంధించి మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వీఆర్వోలు అందరూ తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమానికి హాజరుకావలసి ఉంటుందని అన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నిడమర్రు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జననేత సంక్షేమ సారథి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు వైయస్సార్ పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు మాజీ గుంటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. సందర్భంగా నిడమర్రు మండలం బువ్వనపల్లి క్యాంపు కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెజ్జు వెంకటేశ్వరరావు, గణపవరం ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్ధవరం రాము) సంకు సత్య కుమార్, జడ్పిటిసి కోడే కాశీ, కొమ్మర గ్రామ సర్పంచ్ కూరెళ్ళ వెంకటరత్నం, శెట్టి రాజా, కొట్టు నరేష్, మాదేటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో వాడవాడల సెమిక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : సెమిక్రిస్మస్ వేడుకలను ముదినేపల్లి మండలంలో వాడవాడల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లెమన్స్ ఇవాంజలికల్ ఫెలోషిప్ చర్చిలో బ్రదర్ బాబురావు, రాజు, ఆర్సిఎం చర్చిలో పాస్టర్ కమతం మరియ దాసు, సిస్టర్ అవేస్, టి సంధ్య, సయ్యద్ జిలాని ఏసుక్రీస్తు పాపులను రక్షించుటకు లోకానికి వచ్చి శాంతి, సమాధానం , ఆరోగ్యాలను ప్రసాదించారన్నారు. ఆయన పుట్టుక మహోన్నతం, అద్భుతమని కొనియాడారు. క్రిస్మస్ గీతాలు , చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

తోకలపల్లిలో పేకాట స్థావరంపై దాడి

విశాలాంధ్ర - నిడమర్రు: మండలంలో పేకాట శిబిరంపై దాడి చేసి పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.72 వేల 50 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు నిడమర్రు ఎస్ఐ ఎస్ ఎన్ వి వి రమేష్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారంనిడమర్రు మండలం తోకలపల్లిలో గ్రామంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఆ శిబిరంపై దాడి నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. 6గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మళ్లీ అధికారంలోకి వస్తాం

– వైసీపీ పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం

విశాలాంధ్ర - కుక్కునూరు : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైసీపీ కచ్చితంగా మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు స్పష్టం చేశారు.ఆదివారం కుక్కునూరులో జరిగిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో బాలరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు.ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల కన్వీనర్ తాండ్ర రాజేష్, సర్పంచ్ రావు మీనా, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, రావు, వినోద్, కుచ్చర్లపాటి. నరసింహరాజు, చంటి నాయుడు, నవీన వర్మ, పరవ రామిరెడ్డి, రమణా రెడ్డి ,భాను ప్రసాద్, అల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పార్కులో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్కులో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం వైభవంగా నిర్వహించారు. యోగ సభ్యుల ఆధ్వర్యంలో యోగా గురువు దిలీప్ లక్ష్మి యోగ విశిష్టతను తెలిపారు. మానసిక

ప్రశాంతతకు ఒత్తిడి లేని జీవితానికి ధ్యానం గొప్ప యోగం అన్నారు. మనసును ప్రశాంత పరచడం ద్వారా వ్యాధులకు దూరంగా జీవించవచ్చునని అన్ని రోగాలకు మూలం మానసిక ఒత్తిడి అని అన్నారు. అందరితో ధ్యానం చేయించారు. సాత్విక ఆహారం తీసుకోవడం ద్వారా మనిషిలో సాత్విక లక్షణాలు ఏర్పడతాయని తద్వారా మంచి సమాజ నిర్మాణానికి పాటలు పడతాయని ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భావితరాలకు ఆ ఫలాలను అందజేయాలని ఆకాంక్షించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఈమని శశి కుమార్ శర్మ మహర్షి జీవితాలను వారి ఆలోచనలు వారు చేసిన ధ్యానమార్గాలను ప్రస్తుతిస్తూ పిడి నరసింహరాజు చేస్తున్న జనహిత కార్యక్రమాలను పోల్చుతూ ఈయన ఆధునిక మహర్షిగా కొనియాడారు. ధ్యానం మనిషిలో పరివర్తన తీసుకురావడం ద్వారా ఆయుష్షుని పెంచుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో యోగ సభ్యులతో పాటు వ్యాయామ బృంద సభ్యులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పలువురు ఔత్సాహికులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-కాళ్ల : పోలియో రహిత సమాజాన్ని స్థాపించడం ప్రతి ఒక్కరి బాధ్యత ని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి అన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవం పురస్కరించుకొని పెద్ద అమెరం పంచాయతీలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొని పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు స్వయంగా వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 1,80,000 చిన్న పిల్లలకు వ్యాక్సిన్ వేయడానికి 13,500 సెంటర్లలో 5000 మంది సిబ్బంది ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు విధిగా వేయించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. 2011 నుంచి ఒక్క పోలియోకేస్ కూడా నమోదు కాలేదని ఆమె తెలియజేశారు. మండలంలో 97% వేసినట్లు డాక్టర్ రంగం నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ.జి. గీతా బాయ్, సర్పంచ్ దొక్కు సోమేశ్వరరావు, డాక్టర్ సునీల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా అంగవైకల్యం లేకుండా ఉంటారని రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదేటి సత్యనారాయణ తెలిపారు. పోలియో చుక్కల కార్యక్రమం సందర్భంగా ఆదివారం కొయ్యలగూడెంలో పలు పోలియో చుక్కల కేంద్రాలను రోటరీ క్లబ్ సభ్యులతో కలిసి ఆయన సందర్శించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వారి ఆరోగ్య విషయాలను తల్లిదండ్రులకు సూచించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దారం సత్తిరాజు, మాలేటి అప్పలరాజు, మజ్జి సూరిబాబు, గిరామ్మోహన్ రావు, మద్దు గోపి, మాటూరు రాధాకృష్ణ, చిరపూరు శ్రీను, యాతం సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు వయసు గల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాలకు ఆమె హాజరై చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, డాక్టర్ తస్లీమా, డాక్టర్ ఉమా శంకర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా బయ్యనగూడెం ప్రభుత్వాసుపత్రి పరిధిలో ఉన్న సరిపల్లి, బయ్యన గూడెం, రామనుజ పురం, వేదాంతపురం, నరసన్న పాలెం, సీతంపేట, రాజవరం, పలు గ్రామాలలో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు నిర్వహించడం జరిగిందని ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ . సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమాలలో కూటమి పార్టీల నాయకులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లి : పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలో వడాలిలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వీరమల్లు నరసింహారావు, శ్రీహరిపురంలో సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావుతో పాటు గ్రామాల సర్పంచులు, అధికారులు , ప్రజాప్రతినిధులు , ముదినేపల్లి , గురజ , దేవపూడి పిహెచ్సి పరిధిలో వైద్య సిబ్బంది ప్రభుత్వ లక్ష్యానికి చేరువలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ , వైద్యులు శాంతిశ్రీ , శ్వేత , భవాని పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : ప్రతి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అని శాసనమండలి చైర్మన్ కొయ్య మోసేను రాజు అన్నారు.భీమవరం బ్యాంకు కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఆదివారం ఉదయం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మించాలంటే ప్రతి తల్లి తండ్రి బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. ఆదివారం బర్రింకలపాడు గ్రామంలో పోలియో చుక్కలు ఆయన వేశారు. సందర్భంగా మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, డిప్యూటీ డిఎంహెచ్ జె సురేష్, వైద్యాధికారి మణికంత, సిబ్బంది కే ప్రసాదు, ఎస్ మంగ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరవాసరం: తలిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయించి, పోలియో బారిన పడకుండా కాపాడుకోవాలని తహశీల్దార్ ఏవి.రామాంజనేయులు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్ర మంలో భాగంగా స్థానిక హైస్కూల్లో ఆదివారం ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు ఆయన పోలియో వాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ చిన్నారులు పోలియో వ్యాధి బారిన పడకుండా వాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లితండ్రులపై ఉందన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సం.ల లోపు వయసు కలిగిన ప్రతీ చిన్నారికి పోలియో వాక్సిన్ వేయడం జరుగుతుందని, నేడు, రేపు ఇంటింటికీ వెళ్లి పోలియో వాక్సిన్ తీసుకోని చిన్నారులను గుర్తించి, వారికి వారి ఇంటివద్దే వాక్సిన్ అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

పాలకోడేరు. : పాలకోడేరు మండలంలో 0-5 సంవత్సరాల వయసుగల చిన్నారులకు 96% పల్స్ పోలియో పూర్తయినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా 3299 మంది పిల్లలు ఉండగా ఆదివారం 3178 పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా 32 బూత్లను ఏర్పాటు చేసినట్లు బూత్ లలో వైద్య సిబ్బందితోపాటు, ఐసిడిఎస్ సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. పోలియో చుక్కల కేంద్రాలను ఎంపీడీవో వి. రెడ్డియ్య పర్యవేక్షించారు.

క్రీడల్లో రాణించాలి

రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

విశాలాంధ్ర -భీమవరం: సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని వ్యాయామానికి, క్రీడలకు కేటాయించాలని రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు అన్నారు.డిఎన్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం రాష్ట్రస్థాయి పురోహిత్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం ఎమ్మెల్యే, రాష్ట్ర పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని వ్యాయామానికి, క్రీడలకు కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలుగుతామన్నారు. అన్ని రంగాలలో మాదిరిగానే క్రీడారంగంలో కూడా మేము ఉన్నాము అని పురోహితులు రాష్ట్రస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. నిరంతరం ఇటువంటి క్రీడ పోటీలలో పాల్గొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పురోహితులు రాష్ట్రస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎప్పుడు దైవ సన్నిధిలో ఉండే పురోహితులు ఈ విధమైన క్రీడలు నిర్వహణకు ముందుగా రావడం గొప్ప విషయం అన్నారు. ఇటువంటి క్రీడా పోటీల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుంది అన్నారు. మంచి ఆరోగ్యానికి ఇటువంటి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో డిఎన్ఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, నిర్వాహక సభ్యులు బ్రహ్మజ్యోసుల సుబ్రహ్మణ్య శర్మ, బ్రహ్మజ్యోసుల ప్రసాద్ శర్మ, చందూరి కామేశ్వరరావు శర్మ, చెరుకుపల్లి సంతోష్ కుమార్ శర్మ, పురోహితులు వేలూరి బుజ్జి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఊరూవాడా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - కడియం : పరిపాలన లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి సంక్షేమ పథకాల ద్వారా పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అభినందనీయులని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆదివారం కడియం లో గిరజాల బాబు ఆధ్వర్యంలో జరిగిన పుట్టినరోజు వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన 17 మెడికల్ కాలేజీల చిత్రపటాలను ప్రదర్శిస్తూ, అరటి పళ్ళు మరియు పువ్వులతో జగన్ చిత్రపటాన్ని గీసి సరికొత్తగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ గిరజాల బాబు ప్రతి సంవత్సరం ఒక్కొక్క కొత్త కాన్సెప్ట్ తో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం పుట్టినరోజు వారోత్సవాలను వివిధ సేవా కార్యక్రమాలతో నిర్వహించడంతో పాటు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన కాన్సెప్ట్ అభినందించదగ్గ విషయమని అన్నారు. జవాబుదారీతనం లేని పాలనకు చంద్రబాబు ఉదాహరణ అయితే, జవాబుదారీగా ప్రజలలో ఉంటూ స్వర్ణ యుగం లాంటి పరిపాలన అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అన్నారు. అనంతరం వైసిపి కార్యకర్తలు అభిమానులు మధ్య భారీ కేక్ కటింగ్ చేశారు. హ్యాపీ బర్త్డే జగన్ మావయ్య అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. అలాగే మండలం లోని పలు గ్రామాలలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామా యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా చాంపియన్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : తాను నటించిన చాంపియన్ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉందని యంగ్ హీరో రోషన్ చెప్పారు. ఆదివారం స్థానిక ప్రసాద్ ఆదిత్య మాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన, హీరోయిన్ అనస్వర రాజన్ తో కలిసి పాల్గొన్నారు. వైజయంతీ బ్యానర్ లో పనిచేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భారీ స్థాయిలో ఈ చిత్ర నిర్మాణం జరిగిందని, మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి చాలా మంచి సంగీతాన్నిచ్చారన్నారు. ఈ చిత్రానికి పనిచేసిన నృత్య దర్శకులంతా చాలా మంచి డ్యాన్స్ మూవ్ మెంట్స్‌ని ఇచ్చారన్నారు. ఈ చిత్రాన్ని చేయడం తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఈ చిత్రం ఓ మాస్ ఎంటర్ టెయిన్‌మెంట్ అని, చివరి 45 నిముషాలు సినిమా ఆడియన్స్‌ని కట్టిపడేస్తుందని, ఈ చిత్రం తప్పక సూపర్ సక్సెస్ కొట్టి తమకు మంచి పేరు తీసుకువస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఈ చిత్ర కథానాయిక అనస్వర రాజన్ మాట్లాడుతూ తాను కేరళకు చెందన ఆర్టిస్టునని, మలయాళంలో అనేక చిత్రాలు చేశానన్నారు. తెలుగులో మొదటి చిత్రమన్నారు. ఈ చిత్రంలో పనిచేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు.

డిసెంబర్ 25న విడుదల కానున్న ఛాంపియన్ పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామా యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా. అశ్వనీదత్ సమర్పణలో స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై ప్రియాంక దత్, జి.కె. మోహన్, జెమిని కిరణ్ నిర్మించిన ఈ సినిమాకు ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. . రోషన్ మేక, అనస్వర రాజన్, నందమూరి కల్యాణ్ చక్రవర్తి, అర్చన ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా టీజర్‌ను నవంబర్ 1న ట్రైలర్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.

సంక్షేమ రారాజు జగన్



విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదివారం రుడా మాజీ ఛైర్మెన్ షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో ఆమె నివాసంలో ధూమ్ ధామ్ గా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. వందలాది మంది వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో షర్మిలా రెడ్డి కేక్ కట్ చేసి జగన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అనేకం ప్రవేశం పెట్టి పేద ప్రజల గుండెల్లో జగనన్న నిలిచి పోయారని, ఆ కారణంగానే ఈ రోజున అందరూ జగన్ పుట్టిన రోజు వేడుకలను ఓ పండుగలా చేసుకుంటున్నారన్నారు. అనంతరం షర్మిలా రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్త్రీలకు, వృద్ధులకు రగ్గులు, స్వీట్లు పంచిపెట్టారు .

నిడదవోలు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకనిడదవోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనగా కేక్ కటింగ్ చేసి అనంతరం గవర్నమెంట్ హాస్పటల్లో సత్యసాయి నిత్యాన్నదాన పథకం గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు బ్రెడ్లు, ఫ్రూట్స్, భోజనం ప్యాకెట్లును మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి సత్తిబాబు, మండలం వైసిపి అధ్యక్షులు అయినీడి పల్లారావు, ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి దుర్గారావు,మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, పట్టణ వైసిపి కౌన్సిలర్లు, సర్పంచులు నియోజకవర్గ,వివిధ గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



నరసాపురం: వైసీపీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా నరసాపురం నియోజకవర్గంలో పశ్చిమగోదావరి జిల్లా వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసాపురం నియోజకవర్గంలో మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామంలో, కేక్ కటింగ్ చేశారు. అనంతరం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలోవై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో జగన్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు, భీమవరం నియోజక వర్గంలో పలు ఏరియాల లో వైయస్సార్ పార్టీ భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, స్వీట్లు పంచారు, అనంతమైన మాట్లాడుతూ పేదల పెన్నిధి జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆధారాభిమానాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు, ఆయన ప్రభుత్వంలో నిరుపేదలకు మేలు జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పనులు ప్రజలు మర్చిపోలేదన్నారు, వివిధ కార్యక్రమాల్లో గంట రాహుల్, భీమవరం పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు,, సాయి బోయిన సత్యనారాయణ, రాయవరపు శ్రీనివాసరావు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరులు కురిపించే అంతర పంట అగర్ వుడ్

విశాలాంధ్ర-టీ నరసాపురం: సిరులు కురిపించే అంతరపంట పంట అగర్ వుడ్ అని ఆడం అగర్ వుడ్ సంస్థ సిఇఓ సంపంగి ప్రసాద్ తెలిపారు. టీ నరసాపురం పంచాయతీలోని కృష్ణా పురం గ్రామంలో గల కొత్తపల్లి రామ కృష్ణ పామాయిల్ తోటలో అగర్ వుడ్ ఇనాక్యులేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు మంచి ఆదాయం అందించాలనే లక్ష్యంతో తమ సంస్థ అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. పామ్ ఆయిల్, కొబ్బరి, మామిడి, జీడి మామిడి, కోకో,అరటి,జామ,బత్తాయి, సీతాఫలం వంటి తోటల్లో అంతర పంటగా అగర్ వుడ్ సాగు చేయవచ్చునని ఆయన తెలిపారు.ఆడం అగర్ వుడ్ సంస్థ దేశంలోనే మొదటి సారి అగ్రిమెంట్‌తో మొక్కలు అందిస్తుందని ఆయన తెలిపారు.కేవలం 10 సంవత్సరాల్లోనే ఎకరానికి 25 లక్షల నుండి 30 లక్షల వరకు ఆదాయం పొందవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తోట లక్ష్మీ నారాయణ, దారామతు భాస్కర రావు, కొవాసు బుదమన్న దొర, సవరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలుద్దాం

విశాలాంధ్ర - చాట్రాయి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తున్న జగనన్నకు అండగా నిలుద్దామని ఏపీ కోఆపరేటివ్ యూనియన్ మాజీ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి కోరారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను చాట్రాయి మండలంలో పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చాట్రాయి బూరుగుగూడెం తదితర గ్రామాలలో దేశిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రతో ప్రజా సమస్యలను పసిగట్టి ప్రజల మనిషిగా కీర్తించబడ్డారని తండ్రికి తగ్గ తనయుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే సరికొత్త రాజకీయ చరిత్రను సృష్టించారన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి వైసిపి నాయకులు గడ్డం లోకేశ్వర్ రెడ్డి పి. చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మెరుగైన విద్య

విశాలాంధ్ర- నూజివీడు : రాష్ట్రంలోని ప్రతి ఒక్క విద్యార్థికి మెరుగైన విద్యను అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో వైద్య విద్యను పేద విద్యార్థులకు చేరువ చేస్తుంటే వైకాపా, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే చర్యలకు దిగుతున్నారని నూజివీడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తెలుగుదేశం నాయకులు కాపా శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా దుతూ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని, పెట్టుబడులు రాకూడదని,ప్రజలంతా తమకు పాలేరుగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి ఆలోచన అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం 15 నెలల కాలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువచేసిందన్నారు. భవిష్యత్తులో అధికారంలోకి వస్తామని కలలు కంటున్న వైకాపా నాయకుల కలలు నెరవేరవని ఆయన పేర్కొన్నారు.

ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న చవాకుల చారిటబుల్ ట్రస్ట్

సూర్య నరేష్ బాబుకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - పాలకొల్లు : మరొక విశిష్ట అవార్డును చవాకుల చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర్య నరేష్ బాబు సొంతం చేసుకున్నారు. ఆదివారం మన దేశ రాజధాని న్యూఢిల్లీలో సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ సోలిడారిటీ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ సాలిడేటరీ అవార్డు 2025 ను చవాకుల చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర్య నరేష్ బాబు అందుకున్నారు. ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా.. స్థానిక కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా భవనంలో ఘనంగా జరిగింది. చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజానికి ఆదర్శవంతంగా నిలిచి, చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ హ్యూమన్ సాలిడేటరీ అవార్డు 2025 ను, ట్రస్ట్ అధినేత సూర్య నరేష్ బాబుకు అందించినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. అవార్డు అందజేసిన అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు రిటైర్డ్ జస్టిస్ సి.రాజన్ తండాజీ, ఢిల్లీ యూనివర్సిటీ డీన్ నిరంజన్ గారు, మేజర్ జనరల్ పి.కె జైన్ పాల్గొన్నారు. నరేష్ బాబు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ కేంద్ర మంత్రి చేగొండి హరి రామ జోగయ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి (డాక్టర్ బాబ్జి), డాక్టర్ ముచ్చర్ల సంజయ్, వంగ నరసింహారావు తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు

మలకపల్లిలో పల్స్‌పోలియో

విశాలాంధ్ర-తాళ్లపూడి : జాతీయ పల్స్ పోలియో దినోత్సవం మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ పి.అన్నపూర్ణ, డాక్టర్ పి. సుచందనల ఆధ్వర్యంలో తాళ్లపూడి మండల పరిషత్ అధ్యక్షులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జొన్నకూటి పోసిరాజు ప్రారంభించారు. మలకపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సం. లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయటం ద్వారా పోలియో రహిత సమాజంగా మార్చ వచ్చన్నారు. తాళ్లపూడి పి.ఎచ్.సి లో డాక్టర్ హారిక గుప్తా, వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరస రామారావు, గజ్జరం లో సర్పంచ్ గండి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.